వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 3, మార్చి, 2023 16 పేజీలు

## ప్రీతి తల్లిదండ్రులను పరామర్శించిన మాణిక్యరావు ఠాక్రే



16లో..

# గండ్ర వర్సెస్ గండ్ర



- భూపాలపల్లిలో 144 సెక్షన్ అమలు
- భారీగా పోలీసు బలగాల మోహరింపు
- పెద్ద ఎత్తున కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్
- గండ్ర దంపతులను అడ్డుకున్న పోలీసులు
- హన్మకొండలో కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణరావు హౌజ్ అరెస్ట్
- పట్టణంలో ఉద్రిక్తత పరిస్థితులు



భూపాలపల్లి,ప్రభాతవార్త
భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావుల మధ్య నెలకొన్న మాటల యుద్ధం ఎట్టకేలకు గురువారం ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. ఆరోపణలు నిరూపించటం కోసం గురువారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్దకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రావాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సవాల్ విసరగా, అందుకు ప్రతిగా అన్ని ఆధారాలతో తాను వస్తానని, ఆరోపణలు చేసింది నేనే కనుక బహిరంగ చర్చకు వస్తామని గండ్ర సత్యనారాయణరావు బుధవారం ప్రకటించారు.



## అడవుల్లో గోల్‌మాల్!

- ఏకోటూరిజం పేరుతో తూ.. తూ .. మంత్రంగా పనులు
- చెక్‌పోస్టుల వద్ద వసూలు చేసిన డబ్బులతో మొరం రోడ్డులు
- వైల్డ్‌లేఫ్ విభాగానికి చేతినిండా పనులే
- దేనికి దోహద పడతాయని ఈ పనులు చేస్తున్నట్లో?
- ఎవరికి వారే యమునా తీరు.. పెద్దాయన దారే వేరు
- అడవుల్లో వాగులపై రాతి కట్టడాలు
- ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ పనులు

తాడ్వాయి, ప్రభాతవార్త : అడవుల్లో చేపట్టిన పనులు మాత్రం అడ్డగోలుగా మారాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ పనులు దేనికోసం చేస్తున్నారో కానీ చేపిస్తున్న అధికారులకే తెలుసు .. చేసే కాంట్రాక్టర్‌లకే తెలుసు అనే విధంగా ఉంటున్నాయన్నారు. ప్రధాన రహదారి సమీపం నుండి ముడుం పోసి 200ల మీటర్లు దూరంగా దాక రోడ్లను వేశారు. కానీ వర్షం కురుస్తే మొరమంతా కొట్టుకుని పోతుంది. మళ్ళీ మామూళ్ళు కాలి బాటలు మిగులుతాయి.



## అసమర్థ పాలనలో ఆడబిడ్డల ఆత్మహత్యలు

- బైబై కెసిఆర్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెల్తుంది
- పొన్నంకు అవకాశం ఇస్తేనే తెలంగాణ వచ్చింది
- టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి



## ఏసీబీకి చిక్కిన అవినీతి చేప

### సీసీరోడ్డుపనుల బిల్లుకు రూ.65వేలు లంచం డిమాండ్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన జీపీ కార్యదర్శి

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి2 ప్రభాతవార్త : సీసీరోడ్డుపనుల బిల్లు చేయడానికి రూ.65వేలు లంచం డిమాండ్‌చేసి లంచం తీసుకుంటు పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సంఘటన జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఏసీబీ డీఎస్‌పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శివునిపల్లి గ్రామంలో న్ఆర్ఈజీఎస్ఎఫ్ నిధులు 21లక్షల ద్వారా మంజూరైన సీసీరోడ్డు పనులు చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ శివరాత్రి కొమురయ్య చేపట్టారు.



బాధితుడు కొమురయ్య



ఏసీబీ డీఎస్పీ సుదర్శన్



పంచాయతీ కార్యదర్శి

ఏసీబీ

# గండ్ర వర్సెస్ గండ్ర వివాదం

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో గురువారం పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంటుందని ఊహించిన పోలీసులు 144 సెక్షన్ అమలు చేసి వారం రోజుల పాటు కొనసాగిస్తామని ఎస్పీ సురేందర్‌రెడ్డి ప్రకటించారు. గురువారం భూపాలపల్లి పట్టణంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ వారి అనుబంద సంఘాలకు చెందిన నాయకులను పెద్ద ఎత్తున అరెస్ట్ చేసిన పోలీసులు స్టేషన్‌కు తరలించారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా పట్టణంలోని అంబేద్కర్, జయశంకర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. అంతే కాకుండా ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు పెంచారు. క్యాంపు కార్యాలయంకు తాళం వేసి బందోబస్తు నిర్వహించారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధారాలతో క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్‌కు బయలు దేరగా పోలీసులు అడ్డుకున్నారు. అదే విధంగా బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్న కాంగ్రెస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరావును హన్మకొండలోని ఆయన ఇంటి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఆయనను హౌజ్ అరెస్ట్ చేయగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. పట్టణంలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కడ చూసినా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు. శాంతి బద్రతలను ఎస్పీ సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, సీఐలు రాజిరెడ్డి, వాసుదేవరావు, జానీ నర్సింహులు చర్యలు చేపట్టారు. కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి దిష్టి బొమ్మను జయశంకర్ బొమ్మ వద్ద దగ్ధం చేశారు.

### మాటల్లో చెప్పే రేవంత్...చేతల్లో చూపించాలని హెచ్చరించిన ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి

తనపై భూపాలపల్లి వేదికగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణల మేరకు గురువారం ఉదయం క్యాంపు కార్యాలయం నుండి బయలు దేరిన తనన, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతిని పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ఎంఎల్ఎలపై నిరాధారమైన ఆరోపణలు చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈవిషయంలో పోలీసులు నిరాధార ఆరోపణలు చేసిన ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. రేవంత్‌రెడ్డి భూపాలపల్లి బహిరంగ సభలో చేసిన ఆరోపణలపై ఎప్పటికైనా బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నానని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటించారు. పోలీసుల నిర్బంధంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను, నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలని పోలీసులను కోరారు. తాను చట్ట ప్రకారం, రాజ్యాంగంలోని నిభందనలు అనుసరించి భూముల కోనుగోలు, ఇతర వ్యాపారాలు చేయటం జరుగుతుందని, దమ్ముంటే ఆరోపణలు రుజువు చేయటానికి పోలీసు శాఖ, కోర్టులు ఉన్నాయని, భూపాలపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ కరువు అయినందున దిక్కుతోచక కొంత మంది ఆరోపణలు చేస్తున్నారని, వారికి దమ్ము ఉంటే రుజువు చేయాలని డిమాండ్ చేశారు. మాటల్లో చెప్పే రేవంత్‌రెడ్డి, తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలని అన్నారు. నిరాదార ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

### అక్రమాలను బయటపెడతారనే హౌజ్ అరెస్ట్

భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అవినీతి బండారం ఎక్కడ బయట పడుతుందనే ముందస్తుగా అధికారంను ఉపయోగించి పట్టణంలో 144 సెక్షన్ అమలు చేయించాడని, ఆధారాలతో సహా రుజువు చేసేందుకు వచ్చే క్రమంలో హన్మకొండలో తనను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని, నేను ఓడిపోతే శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటామని ప్రకటించారు. ఎంఎల్ఎ గండ్ర అవినీతి అక్రమాలను నిరూపించని పక్షంలో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద ముక్కు నేలకు రాస్తా అని ప్రకటించారు.

### బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల అరెస్ట్

భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు సిరుప అనిల్, ముంజంపల్లి మురళీధర్, కమల, పిల్లలమర్రి శారద, మేకల రజిత, చల్లా రేణుక, రవికుమార్, నూనే రాజు, నాయకులు కటకం జనార్ధన్, చిరంజీవి, కట్ల పూర్ణచందర్, తాటి అశోక్, మేనం రాజేందర్, పూసల యుగేంద్రాచారి, మారేల్ల సేనాపతి, మోతే రాజు, మాడప్రతాప్‌రెడ్డి, నాగుల రాజిరెడ్డి, దోంగల అయిలయ్య, బేతు రమేష్, జనగాం శ్రీనివాస్, బుర్ర రాజు, బుర్ర మనోజ్, బిల్ల అశోక్‌రెడ్డి, ఎండి కరీం, రవీందర్‌రెడ్డి, క్యాతరాజు సాంబమూర్తి, మందల విద్యాసాగర్‌రెడ్డి, కరాటే శ్రీనివాస్ వారి ఇంటి వద్ద అరెస్ట్ చేసిన పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు చిరంజీవి, కట్ల పూర్ణచందర్, ఆద్వర్యంలో నాయకులు జయశంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

### పోలీసుల అరెస్ట్‌లో కాంగ్రెస్ నాయకులు

భూపాలపల్లి పట్టణంలో ముందస్తు చర్యగా పోలీసులు గురువారం కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు బుర్ర కోంరయ్య, అంబాల శ్రీనివాస్ తదితరులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.







# అడవుల్లో గోల్‌మాల్!

(మొదటి పేజీ తరువాయి..)

ఏకో టూరిజం పేరుతో ఎన్నో పనులు చేస్తున్నామని అధికారులు అంటున్నారు. కానీ అవన్ని కంటి తుడుపు పనులే అంటున్నారు. తూ .. తూ .. మంత్రంగా చేయించి అధికారులు చేతులుదులుపుకుంటున్నారు. వాహనదారుల వద్ద వసూలు చేసిన డబ్బులతోనే అడవుల్లో రోడ్లు వేయించడం, వాగులపై రాతి కట్టడాలు నిర్మించడం వంటివి చేస్తున్నారని చెపుతున్నారు. ఆ పనులు ఎప్పటికి ఉంటాయో అనేది ప్రశ్నార్ధకంగా మిగిలింది. వైల్డ్ లేఫ్ విభాగానికి చేతినిండా పనులు దొరికినట్లు ఉంది అని ప్రతి మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఎవరికి వారే యమునా తీరే .. పెద్ద సారు దారే వేరు అనే అటవి శాఖలోని అధికారులు, సిబ్బంది అనుకోవడం కాస్తా .. ఆనోట .. ఈ నోట బయటకు పొక్కింది. లక్షలాది రూపాయలను పనుల పేరుతో దుబార చేయడమేనని అంటున్నారు. అడవి కాలుష్యం కాకుండా చేయడం టూరిస్టులు వస్తే జంతువులను, అడవులను సందర్శించడం ఆహ్లాదకరంగా ఉన్న పచ్చికబయలను చూడడం .. ఆనంద పడేందుకు దోహద పడతాయని ఈ పనులు చేస్తున్నట్లు అధికారులు అంటున్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేప

(మొదటి పేజీ తరువాయి..)

పనులు పూర్తికావడంతో వాటికి సంబంధించిన బిల్లులు చేయమని సదరు కాంట్రాక్టర్ కొమురయ్య శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కుర్ర చిరంజీవిని అడుగగా 65వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత కొంతకాలంనుంచి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటు ఇబ్బందులకు గురిచేస్తుండడంతో అంతకు ముందుగా ఉన్న పంచాయతీ కార్యదర్శికి రూ.15వేలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన 50వేలు ఇవ్వాలని కొమురయ్యను చిరంజీవి డిమాండ్‌చేయగా విసిగిపోయి గతనెల 23న ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈక్రమంలో బాధితుడు కొమురయ్య రూ.50వేల నగదును శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందచేయగా వాటిని తీసుకుని బయటకు వస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. అతనిని అరెస్టుచేసి హైదరాబాద్ జైలుకు పంపించడం జరిగిందని, ఈవిషయంపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

### లంచం డిమాండ్‌చేసి వేధించాడు..:

సీసీరోడ్డుపనులు పూర్తయిన తరువాత బిల్లుచేయాలని పంచాయతీ కార్యదర్శి వద్దకు వెళ్లితే 65వేల రూపాయలు లంచం ఇస్తేనే బిల్లుచేస్తానని తనను మానసికక ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని బాధితుడు కొమురయ్య తెలిపారు. సీసీరోడ్డు పనులకు అప్పులు చేసి పనులు పూర్తిచేయడం జరిగిందని అటుపనులకు బిల్లులు చేయకపోవడంతో అప్పులకు వడ్డి పెరుగుతున్నాయి. ఇటు లంచం డిమాండ్ చేసి ఇబ్బందులకు గురిచేయడంతో విసిగిపోయి ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు.

# మహనీయుల విగ్రహాలు అనువైన స్థలంలో ఏర్పాటు చేయాలి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త, మార్చి, 02:**
దేశానకి తలమానికంగా ఉండే మహానీయులు విగ్రహాలు అందరికీ అనువైన స్థలంలో ఏర్పాటు చేయాలని బిఎస్‌పి నియోజకవర్గ ఈసీ మెంబర్ నాయకుడు దాట్ల నరేశ్ డిమాండ్ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని భాహుపేట గ్రామంలో ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రాహాం ఏర్పాటు విషయంలో అధికార పార్టీకి చెందిన ఓ సర్పంచ్ ఉద్దేశ పూర్వకంగా సమాధుల పక్కన ఏర్పాటు చేయాలనుకోవడం హేయమైన చర్య అని ఆ మహానుభావున్ని కించ పరిచినట్లే నని అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయితీ వద్ద విశాలమైన స్థలం ఉన్నా ఏకపక్ష నిర్ణయంతో వ్యవహరంచడం సరైన పద్దతి కాదని గ్రామంలోని పార్టీకు కుల సంఘాలకు అతీతంగా నిర్ణయంతో ముందకు వెల్లాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, స్థానిక తహాశీల్దార్ గుజ్జుల రవిందర్‌లను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ నాయకులు గంగరబోయిన ప్రవీణ్ ముధిరాజ్, మర్రి రజినికాంత్, కీర్తి రంజిత్, బత్తిని ప్రధీప్, దాట్ల మనిచంద్, ఎల్లబోయిన అరవింద్, దాట్ల సంధీప్, బదునాపురం సంపత్, చల్ల పున్నం, భరత్ పాల్గొన్నారు.

### మానిక్‌రావు ఠాక్రేను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

**కమలాపూర్ ప్రభాతవార్త మార్చి 02:**
తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ ఇంచార్జి మానిక్‌రావు ఠాక్రే గురువారం హన్మకొండకు విచ్చేసిన సంధర్బంగా మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని కాంగ్రెస్ స్థితి గతులపై కాంగ్రెసె పార్టీ నాయకుల విధానంపై చర్చించినట్లు వారు తెలిపారు, అధికార పార్టీ దుర్వినియోగాలపై అక్రమ కేసులపై వివిరించామని నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించినట్లు ఆయన సానుకూలంగా స్పందించారపి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఒబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ తౌటం రవిందర్, జిల్లా ఉపాధ్యక్షులు దేశిని ఐలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు విష్ణుదాసు వంశీధర్ రావులు ఉన్నారు.

# అసమర్థ పాలనలో ఆడబిడ్డల ఆత్మహత్యలు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 02:**
తెలంగాణ ముఖ్యమంత్రి అసమర్థ పాలనతోనే రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర స్థాయిలో చేపట్టిన హాత్ హాత్ జోడో యాత్రలో భాగంగా మండలంలో కాంగ్రెస్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రబీణ్ రెడ్డి అధ్వర్యంలో కొత్తకొండ వీరభద్రున్ని ధర్శించకుని ప్రత్యేక పూజలు నిర్వహించి హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇసుక దందాలకు, భూ దందాలకు అక్రమాలకు మద్దతిస్తూ లక్షల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. అక్రమ సంపాదనపై ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజల సమస్యలపై లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సామాన్యుడు సైతం గర్వంగా బతుకుతాడని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కుర్చీవేసుకుని పూర్తి చేస్తామని కుర్చి దొరకక ఫామ్ హౌజ్‌లో పడుకున్నాడని హెద్దేవచేశారు. కెసిఆర్‌కు రాష్ట్ర ప్రజలు రిటైర్‌మెంట్ కల్పిస్తేనే ఫామ్ హౌజ్‌లో పూజలూ పునస్కరాలు చేసుకుంటూ శేశజీవితం గడుపుతాడని ఈ పని చేసి రాష్ట్ర ప్రజలు పుణ్యం కట్టుకోవాలని అన్నారు. కరీంనగర్‌లో కెసిఆర్‌ను గెలిపించినా అభివృద్ధి జరగదని తిరిగి పొన్నం ప్రభాకర్‌ను గెలిపించాలని ఒక్కసారి గెలిపిస్తే తెలంగాణ తెచ్చిండని ఇంకోసారి గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాగ్రెస్ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ప్రజలు అదే కోరుకుంటున్నారని ఇప్పటినుండే కెసిఆర్ బైబై అంటూ కాగ్రెస్ శ్రేణులు పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెట్రోలు ధరలు ఒకటేమిటి నిత్యవసర వస్తువులతో పాటు అన్ని పెంచి బడాబాబులకు కట్ట బెడుతున్నాడని కేంద్రంలో బిజెపిని రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను గద్దె దించాలని అప్పుడే రాష్ట్ర బాగుపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ ధర ఐదు వందలకు చేస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ ఎలాంటి పొత్తులు పెట్టుకోబోదని పనికిరాని వాల్లు చేసే అరోపనలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి అశోక్ ముఖర్జీ, కేతిరి లక్ష్మారెడ్డి, మాజి ఎంపిపి కోడూరి సరోజన, మాజి ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, పిడిశెట్టి కనకయ్య, మంగ రామచంద్రం, చంద్రశేఖర్ గుప్తా, అదరి రవి, కొడకండ్ల సుధర్శన్ రెడ్డి, ముల్కనూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడికందుల రాజు, కంకల సమ్మయ్య, జోడు ముందుల వెంకటస్వామి,, గుర్రాల మహెందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితర మండల గ్రామాల కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రెక్కల రామక్క జాతర

**-రెక్కల రామక్క దేవుడిని దర్శించుకున్న రేగా, పొదెం వీరయ్య, జడ్పీ చైర్మన్**



**ఆళ్లపల్లి ప్రభాతవార్త:**
అంగరంగ వైభవంగా మండల పరిధిలోని మర్కోడు పంచాయతీలోని పెద్దూరు గ్రామంలో అతిపెద్ద జాతరగా రెక్కల రామక్క జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కొమరం వంశీయులు పూర్వకాలం నుండి పూర్వీకులు



రెక్కల జాతరను జరుపుకుంటూ ఇప్పుడున్న కొమరం వారి విలవలపు రెక్కల రామక్క దేవుడుని కొరం వారు అతిపెద్ద పండుగగా మండలంలో ఘనంగా మారుమోగే విధంగా అంగరంగ వైభవంగా చేస్తున్నారు. గురువారం పాండవుల గుట్ట నుండి ఉన్నదేవతలను ఆయల పూజారులు వడ్డెలు గిరిజన నృత్యాలతో డోలు సప్పులతో ఎదురుకోలు వేడుకలు నిర్వహించారు. వనదేవతలను పెద్దలపై కొలువుతీర్చారు. ఎదురుకోలు సమయంలో శివశక్తులు పూనకాలు డోలు కబ్బాలతో జాతర ప్రాంగణం మారుమోగింది. తెల్లవారుజామున జరిగే కళ్యాణాన్ని తిలకింఏందుకు వరంగల్ జయశంకర్ భూపాలపెల్లి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. రెక్కల రామక దేవుడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు కొమరం లక్ష్మీనారాయణ, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, ఆళ్లపల్లి అరుణ్, ఏఎస్ఐ వెంకటరెడ్డి, పిఎస్‌వై శ్రీను, జెడ్పిటిసి కొమరం హనుమంతు, కొమరం సత్యనారాయణ, కొమరం వెంకన్న, కొమరం వంశీయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్

**సుజాతనగర్, మార్చి 2 – ప్రభాతవార్త:**



మండలంలోని వేపలగడ్డలో సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. శిబిరాలకు వచ్చే ప్రజలకు కంటి పరీక్షల్లో నిర్వహించి వారికి కావాల్సిన కళ్లద్దాలు అందజేయాలని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమానికి వస్తున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని చెప్పారు. డీఎంహెచ్‌వో శిరీష, తహసీల్దార్ సునీల్‌రెడినడ, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంపీవో ఖాన్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, సర్పంచ్ సీకా కృష్ణవేణి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**సుజాతనగర్, మార్చి 2 – ప్రభాతవార్త:**



స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తుర్రం ముత్తయ్య (55) గుండె పోటుతో మరణించాడు . గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గత రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. అక్కడ నుంచి మృతదేహాన్ని సుజాతనగర్‌లోని ఆయన స్వగృహానికి తరలించారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌లు దాహన సంస్కారాల నిమిత్తం రూ.20 వేలు అందించారు. శాఖా పరంగా అందాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేస్తామని అన్నారు. నివాళులర్పించిన వారిలో సీఐ రమాకాంత్, ఎస్సై తిరుపతిరావు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై రాజేందర్, ఏఎస్సై సత్యం, సిబ్బంది ఉన్నారు.

## ఆదిమ ఆదివాసీ సంక్షేమ పరిరక్షణ జిల్లా అధ్యక్షుడిపై దాడి

**పాల్వంచ, మార్చి 2 – ప్రభాతవార్త:**



జిల్లాలోని ములకలపల్లి మండలం సీతారాంపురం, సోయగంగుల కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమి 241 సర్వే నంబర్‌లోని సుమారు 2 వేల మంది ఆదివాసులు సుమారు ఆరు నెలలుగా నివసిస్తు ఉండగా కొంత కాలం నుంచి సమీర్, అతని సోదరులు ఆ భూమిపై వివాదం చేస్తున్నారు. దీనిపై హక్కులు తమవేనంటూ పలుమార్లు దాడులకు దిగారు. గత రాత్రి 11 గంటలకు కొందరు అక్కడ నివసిస్తున్న వారిపై దాడికి పాల్పడి ఆడవారిపై విచక్షణ రహితంగా అత్యాచారానికి పాల్పడి వెళ్లగొట్టడానికి ప్రయత్నించారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం పాల్వంచ పట్టణ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొంది అనంతరం ములకలపల్లి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళునతన్న సమయంలో దుండులు ఆదిమ ఆదివాసీ నాయకుడు ముక్తేశ్వరరావుపై దాడి చేశారు. సీతారాంపురం మొర్రేడు వాగు బ్రిడ్జిపై నుంచి కిందికి పడేశారు. అదృష్టవశాత్తు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. ముక్తేశ్వరరావును వెంటనే పాల్వంచ పట్టణ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గిరిజన సంఘాల నాయకులు ఈ దాడిని ఖండించారు. వెంటనే సమీర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా కమిటీ నియామకం

**కొత్తగూడెం టౌన్, మార్చి 2 – ప్రభాతవార్త:**



దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా కమిటీని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, డేవీడ్‌లు గురువారం తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా కాకటి బాబు, ఉపాధ్యక్షుడిగా కనుకు రమేష్, శ్యాంలను నియమించారు. జిల్లాలో ఉన్న దళిత జర్నలిస్టులను ఏకతాటిపైకి తేవడానికి కృషి చేయాలని వారు కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన కాకటిబాబు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## ముగిసిన మహిళా క్రీడోత్సవాలు



**నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త**
పట్టణంలోని ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మహిళా క్రీడోత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పలు క్రీడల్లో గెలుపొందిన జట్లు రేపు ఒక్క రోజు విశ్రాంతి అనంతరం నాలుగు, ఐదు తేదిల్లో డివిజన్ లెవల్ గేమ్స్ నర్సంపేట పట్టణ కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించారు. నాల్గవ తేది ఉదయం 9గంటల లోపే విన్నింగ్ టీమ్స్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని చక్కటి ఆహ్లాదకరమైన స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించి సహకరించిన ప్రతీ ఒక్కరికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఉత్సాహంతో డివిజన్ లెవల్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చాలని ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## మంచినీటి సమస్య రాకుండా చర్యలు



**గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త**
ఈ వేసవిలో మంచినీటి సమస్య అనేది ఎదురు కాకుండా గ్రామపంచాయతి పరిధిలో నల్లాల ద్వారా మంచినీరు అందించేందుకు విస్తృత చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. పంచాయతి పరిధిలోని అన్ని ఆవాస ప్రాంతాల్లో వీధివీధికి పైపులైన్ల విస్తరణ పనులు చేపట్టి యుద్దప్రాతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. పట టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో పలు వార్డుల్లో కొనసాగుతున్న పైపులైన్ విస్తరణ పనులు, నల్లాల బిగింపు, లీకేజి పనుల నిర్వహణను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏ వీధిలో కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తున్నామని, నల్లాల ద్వారా మంచినీరు అందించేందుకు అవసరమున్న చోట పైప్‌లైన్లను విస్తరిస్తున్నామని తెలిపారు. సిబ్బందిని కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేసే విధంగా ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు నూతనకమిటీ ఎన్నిక

**మరిపెడ, మార్చి02, ప్రభాతవార్త:**
ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు లావుడ్య రామునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్‌నాయక్‌లు గురువారం తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా మాలోతు తిరుపతినాయక్, జిల్లా జాయింట్ సెక్రటరీగా బోడ శ్రీనునాయక్, కార్యవర్గ సభ్యునిగా మూడు శ్రీకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమ ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## ఘనంగా శ్రీపాదరావు జయంతి

*మహాముత్తారం, మార్చి02, ప్రభాతవార్త*



స్వర్గీయ శ్రీపాదరావు 86వ జయంతిని పురస్కరించుకొని మహాముత్తారం మండల కేంద్రంలో గురువారం కాంగ్రేస్ పార్టీ మండల శాఖ అద్యక్షుడు పక్కల సడవలి ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, జిల్లా ఉపాద్యక్షుడు గంట దేవేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదదుర్గయ్య, కాంగ్రేస్ పార్టీ నాయకులు గడ్డం రాజబాబు, రంగు రవీందర్, అనుప వెంకటయ్య, నజీర్‌ఖాన్, మడిపల్లి సమ్మయ్య, ముక్కెర రాజమల్లుగౌడ్, వేముల మధుకర్‌గౌడ్, రామోజీ, రత్నం, సడవలి, రామగిరి రాజయ్య, లింగమల్ల రాజయ్య, జాడీ బాపు, బౌతు బాపు, గుంపుల రామయ్య, జాడి ఓదెలు, జాటోత్ వంశీరాజ్, శ్రీపతి శ్రీను, తాళ్లపలి సుధాకర్, మాడెం ప్రసాద్, జోడ విజేందర్, జోడ మల్లేష్, వావిల్ల రవి, రూబెన్ నాయక్, పక్కల రాజబాబు, పుట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకరిపై కేసు నమోదు

*మహాముత్తారం, మార్చి02, ప్రభాతవార్త*

పోలానికి కాలువ ద్వారా నీరు పారించుకుంటున్న వ్యక్తి మీద దాడి చేసినందుకు దుర్గం రామయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. గుండా వెంకటయ్య అనే వ్యక్తి పోలానికి కాలువ ద్వారా నీరు కట్టుకుంటుండగా దుర్గం రాంబాబు అనే వ్యక్తి అడ్డు పడి పారతో దాడి చేయగా గాయపడ్డాడు. ఈ క్రమంలో వెంకటయ్య పిర్యాదు మేరకు రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

*మల్హర్‌రావు, మార్చి02, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను భూపాలపల్లి కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ శక్తి కో ఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ మహిళల పట్ల లింగ వివక్ష చూపరాదని, మహిళలపై జరిగే హింసలను అరికట్టాలని, మహిళలు హక్కులు తెలుసుకొని సమాజంలో పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 1001=1098కు కాల్ చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ఆటలు, పాటలు, మహిళల సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రాధిక, వైస్ ఎంపిపి బడితెల స్వరూపరాజయ్య, సూపర్‌వైజర్ సరస్వతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజన సౌకర్యం

*కాటారం, మార్చి02, ప్రభాతవార్త*



పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆద్వర్యంలో కొనసాగుతున్న తరుణంలో ఈ రోజు మంథని నియోజక వర్గ ఎస్సీ సెల్ అద్యక్షుడు పంతగాని సడవలీ, సోషల్ మీడియా ఇంచార్జీ వంగల రాజేంద్రాచారి , బిఆర్ఎస్ మండల ఉపాద్యక్షుడు సడవలి, ఎస్సీ సెల్ ఉపాద్యక్షుడు గంట సమ్మయ్యలు విద్యార్థులకు భోజనంను అందజేశారు.

# సిలిండర్ ధరలను పెంచడం శోచనీయం:దాస్యం వినయ్ భాస్కర్




*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ*



కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎల్పిజి సిలిండర్ ధరలను పెంచడం శోచనీయం అని ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఐటీశాఖ మంత్రివర్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం హన్మకొండ కలెక్టరేట్ ఎదుట కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ వంట వార్పు కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేయడం, పెట్రోల్ ధరలు పెంచడం, కార్మిక వ్యతిరేక చట్టాలు తెర తీయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఇలాంటివి చాలవంటూ మోడీ ప్రభుత్వం రాకముందు 400 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఈ రోజు 1160ని దాటి 1200లకు చేరుకుంది అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన కానుక, ఈ సిలిండర్ ధరల పెంపు అంటూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను తగ్గించే వరకు ఇలాంటి నిరసనలు కొనసాగుతూనే ఉంటాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర యాదవ్, నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికో మృతి పట్ల కొవ్వత్తుల ర్యాలీ

*కాటారం, మార్చి02, ప్రభాతవార్త*



మెడికో విద్యార్థి ధరావత్ ప్రీతినాయక్ మృతి పట్ల కాటారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ మహిళ ప్రధాన కార్యదర్శి సౌజన్యరెడ్డి ఆద్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీకి అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సౌజన్యరెడ్డి మాట్లాడుతూ మెడికో విద్యార్థిని బలితీసుకున్న ర్యాగింగ్ భూతం మరో మారు జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మక్తవరం సుజాత, పద్మావతి, లక్ష్మి, గాదె రమేష్, పంతకాని సడవలి, మందల లక్ష్మారెడ్డి, వంగల రాజేంద్రాచారి, చకినాల రాజయ్య, లక్ష్మి సమ్మయ్య, బానయ్య, రజనీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

*కాటారం, మార్చి02, ప్రభాతవార్త*

స్వర్గీయ శ్రీపాదరావు 86వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని దన్వాడ హైస్కూల్‌లో గురువారం పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ బోడ మమతనరేష్, మాజీ సర్పంచ్ టీవీ రమణ, ఒడిపిలవంచ సర్పంచ్ కోడి రవికుమార్, నాయకులు బోడ శ్రీధర్, శ్రీకాంత్, మహేష్‌గౌడ్, బద్ది రాజేందర్, కొంద్ర రామక్రిష్ణ, పుట్ట శ్రీకాంత్, పసల రమేష్, వెంకట్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కాటారంలో ధరల పెంపునకు నిరసనగా ధర్నా

*కాటారం, మార్చి02, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ కాటారం మండల కేంద్రంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల మహిళ అద్యక్షురాలు ఎలాబాక సుజాత తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, మంథని నియోజక వర్గ ఇంచార్జీ పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్ ఆదేశాల మేరకు కాటారం చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తున్నందున బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ముదిరాజ్ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా ఆచార్య దినేష్‌కుమార్

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :*



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ విద్యావంతు వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా కాకతీయ యూనివర్శిటీ ప్రొ.చింతకాలయ దినేష్‌కుమార్ ముదిరాజ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ప్రొ.చింతకాయల దినేష్‌కుమార్ కేయూలో పొలిటికల్‌సైన్స్ ప్రొఫెసర్‌గా 30ఏళ్లుగా పనిచేసిన అనుభవం ఉందని, ఆయన తెలంగాణ వెనుకబాటుతనం, అణగారిన వర్గాల అభివృద్ధికై తన పరిశోధనల ద్వారా కృషి చేశారని ఈ విశేష అనుభవాన్ని ముదిరాజ్ జాతి అభివృద్ధికోసం పాటుపడడానికి ప్రొ.చింతకాయల దినేష్‌కుమార్ కృషిచేస్తారని బండ ప్రకాష్ గుర్తుచేశారు. కార్యక్రమంలో మహాసభ సలహాదారులు పిట్టల రవీందర్ ముదిరాజ్, రాష్ట్ర యువత అధ్యక్షులు డాక్టర్ గుండ్లపల్లి శ్రీను, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి, సమన్వయ కర్త బొక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఒరుగల్లులో రగులుతున్న రాజకీయ రగడ

**ప్రజాక్షేత్రంలోకి పార్టీల నేతలు**

**బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య ముదురుతున్న వైరం**

**పార్టీల అగ్ర నేతల తాకిడితో హీటెక్కిన రాజకీయం**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

అసెంబ్లీ సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఒరుగల్లు ఉమ్మడి జిల్లాపై ప్రధాన పార్టీలు అయినా బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అగ్రనేతలు ఒరుగల్లు జిల్లాపై ప్రత్యక దృష్టి సారించారు. అధికార పార్టీ బీఆర్ఎస్ అభివృద్ధి పనుల శంకుస్థాపనల ప్రారంభోత్స వాలలో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ముఖ్యమంత్రి తనయుడు ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ భూపాలపల్లి, జనగామ, హన్మకొండ జిల్లాల్లో జరిగిన బహిరంగ సభలలో పాల్గొంటూ అధికార బీఆర్ఎస్ పార్టీలో మరింత జోష్ నింపుతూ కేటీఆర్‌తో పాటు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే తమ తమ నియోజకవర్గాల్లో కలియ తిరుగుతున్నారు. కాగా టిపిసిసి చీఫ్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్రతో ప్రజాక్షేత్రంలోకి వెళుతూ కాంగ్రెస్‌లో కదనోత్సవం నింపుతున్న తరుణంలో హన్మకొండలో జరగిన పాదయాత్రతో కాంగ్రెస్ యువ నేత తోట పవన్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేయగా తీవ్ర గాయాలై ఆసుపత్రిపాలైన విషయం విధితమే కాగా ఈ దాడి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ చేయించాడని స్వయంగా రేవంత్‌రెడ్డి, నగర సీపీకి ఫిర్యాదు చేయడమే కాకుండా బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేయడంతో ప్రతిగా బీఆర్ఎస్ నేతుల కాంగ్రెస్‌పై ప్రతి విమర్శలు చేయడంతో ప్రారంభమైన ఇరుపార్టీల మధ్య వైరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రేవంత్‌రెడ్డి పాదయాత్రలో బీఆర్ఎస్ కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యక్ష దాడులు పూనుకోవడం రేవంత్‌రెడ్డిపై రాళ్లు, టమాటాలు, కోడిగుడ్లతో బీఆర్ఎస్ నేతల దాడి, కాంగ్రెస్ నేతల ప్రతి దాడితో ఇరుపార్టీల మధ్య మరింత రాజకీయ వార్ హీటెక్కగా గురువారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డిలు బహిరంగ విచారణకు ఇరువురు సవాళ్లు విసురుకోగా శాంతిభద్రతల నేపథ్యంలో భూపలపల్లిలో 144 సెక్షన్ విధించడమే కాకుండా హన్మకొండలో భూపాల్లి కాంగ్రెస్ ఇంచార్జి గండ్ర సత్యనారయణరావును ఉదయమే హౌజ్ అరెస్టు చేయడమే కాకుండా సత్యనారాయణరావు ఇంటి చుట్టు భారీగా పోలీసులు మోహరించడంతో కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ పోలీసుల తీరుపట్ల బగ్గుమన్నారు. పలు ప్రాంతాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి శ్రీమానిక్‌రావుథాక్రే గత వారం రోజుల క్రితం పాదయాత్రలో గుర్తు తెలియని బీఆర్ఎస్ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ తోట పవన్‌ను గురువారం హన్మకొండలో పరామర్శించి తోట పవన్‌ను ఓదార్చడమే కాకుండా అధికార పార్టీ బీఆర్ఎస్ దాడులను తీవ్రంగా ఖండించారు. కాగా బిజెపి సైతం నియోజకవర్గాల్లో కార్యకర్తలను సమన్వయం చూస్తూ సభలు సమావేశాలు నిర్వహిస్తుండటంతో జిల్లాలో ఎన్నికల వాతావరణం నెలకొంది. గత వారం రోజులుగా కాంగ్రెస్, బిజెపి మధ్య జరుగుతున్న మాటల యుద్ధంతో పాటు దాడులు ప్రతిదాడులతో ఒరుగల్లు ఉమ్మడి జిల్లా అట్టడుకుతుంది. కాగా ఇరు పార్టీల అగ్ర నేతలు పార్టీ కార్యక్రమాల్లో తలమునుకలు అవ్వడమే కాకుండా అగ్రనేతల తాకిడితో ఒరుగల్లులో రాజకీయం మరింత వేడెక్కింది. సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందే రాజకీయ చారిత్రాత్మకమైన ఒరుగల్లులో ఇరు పార్టీ మధ్య జరుగుతున్న సంఘటనలు దాడులు, ప్రతిదాడులు మరింత ముదురే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా ఒరుగల్లు నగర సీపీ ఆదేశాల మేరకు ఒరుగల్లు పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ దాడులకు భయపడేది లేదు

**రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**తెలంగాణ రాష్ట కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావుథాక్రే**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

బీఆర్ఎస్ పార్టీ గుండాల దాడులకు భయపడేది లేదు రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి శ్రీమాణిక్‌రావుథాక్రే అన్నారు. బీఆర్ఎస్ గుండాల దాడిలో తీవ్రంగా గాయపడిన యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్‌ను పరామర్శించి నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావుథాక్రే ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి హన్మకొండ అడ్వకేట్ కాలనీలో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించనున్నారు. ఈ సందర్భంగా పవన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామి ఇచ్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, మాజీ మజీమంత్రి వర్యులు సంభాని చంద్రశేఖర్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంఎల్‌సి కొండ మురళీధర్‌రావు, టిపిసిసి సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు హెచ్ వేణుగోపాల్, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, టిపిసి ప్రధాన కార్యదర్శి కూచన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## రవీందర్‌రెడ్డికి డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :*

కేయూ మ్యాథమెటిక్స్ విభాగానికిచెందిన కొండం రవీందర్‌రెడ్డికి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రవీందర్‌రెడ్డి మ్యాథమెటికల్ మోడలింగ్ ఆఫ్ డెసిషన్ మేకింగ్ ఆప్టిమైజేషన్ ప్రాబ్లం అండర్ ఫజి ఎన్విరాన్మెంట్ అనే సిద్ధాంత గ్రంథాన్ని డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ రవీందర్‌రెడ్డిని అధ్యాపకులు విద్యార్థులు బోధనేతర సిబ్బంది అభినందించారు.

## లోడీ సాంఘీక సేవా సంస్థ వారి చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

*రాయపర్తి, మార్చి 2, ప్రభాతవార్త*




మండలంలోని తీర్మాలాయపల్లి గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో లోడి సాంఘీక సేవా సంస్థ చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఎస్ఓ కవిత అధ్యక్షతన జిల్లా కోఆర్డినేటర్ వీరబాబు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ వీరబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికల రక్షణ సంరక్షణ కోసం చైల్డ్‌లైన్ 1098 నిరంతరం 24 గంటలు పని చేస్తుందని పిల్లలకు ఎలాంటి ఆపదలు ఉన్న ఈ నెంబర్‌కి ఫోన్ చేసి దీని సేవలు వినియోగించుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు బాల కార్మికులు అనాథలు బిక్షాటన చేస్తున్న బాలలు తప్పిపోయిన బాలల అక్రమ దత్తత అక్రమ రవాణా, సైబర్ క్రైమ్‌కి గురవుతున్నటువంటి పిల్లలకు ఎక్కడ కనిపించిన వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని అన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారిని తిరిగి మళ్లీ పాఠశాలకు పంపించాలని ఎస్వో కోరడం కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సనబలక్ష్మి, చైల్డ్‌లైన్ మండల కోఆర్డినేటర్ మత, శిరీషా, టీచర్స్ పాల్గొన్నారు.




## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



*పర్వతగిరి, మార్చి 2, ప్రభాతవార్త*

కళ్యాణ లక్ష్మి చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పంపిణీ చేశారు. గురువారం పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, తహాసీల్దార్ కోమి, ఎంపీడివో సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి

*పర్వతగిరి, మార్చి 2, ప్రభాతవార్త*




పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి రాయపురం రమేష్ కుమారుడు జస్వంత్ మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వారి ప్రార్థీవ దేహానికి నివాళ్లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆడబిడ్డల తల్లిదండ్రులకు భరోసా కళ్యాణలక్ష్మి

**- ఎంపిపి జినుగు అనిమిరెడ్డి**

*రాయపర్తి, మార్చి 2, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎంపిపి అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం అవరణంలో ఇటీవల వివాహాలు అయిన కేషవపురం గ్రామానికి చెందిన అలుగోజ్ సరస్వతికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష్మి పథకం నుండి మంజూరైన చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిచడమే సీఎం కేసిఆర్ లక్ష్యం అని అన్నారు. జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎంపిడివో జీ.కిషన్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, చిన్నల రాజబాబు, గబ్బెట యాకయ్య, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకలపల్లి నుండి దబిడిపేట వరకు రోడ్డు నిర్మించాలి

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని ఇటుకాపల్లి నుండి దబిడిపేట వరకు రోడ్డు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అన్నారు. ఇటుకలపల్లి నుండి దబ్బిడిపేట గ్రామ వరకు రోడ్డు నిర్మించాలని ఆ రోడ్డుకు రోజు వారిగా కొన్ని వందల మంది ప్రయాణం చేస్తున్నారని గుంతల మయం అయిన రోడ్డును నిర్మి ంచాలని కోరుతూ గ్రామంలో ప్రజానీకంతో సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో సంతకాల సేకరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటుకాలపల్లి గ్రామ ము నుండి సుమారుగా మూడు కిలోమీటర్ల దూరం రైతులు రైతు కూలీలు అనేక అవస్థలు బడి ప్రయాణం చేస్తున్నారని ఈ రోడ్డు మొత్తం పూర్తిగా ధ్వంసం వాహనాలు నడవలేని పరిస్థితి ఉందని అందువల్ల ప్రజలు కాలిన డకన నడుస్తూ అనేక ఇబ్బం దులకు గురవుతున్నారని ఒకటి రెండు వాహనాలు ఆ రోడ్డుపై వెళ్లినందుకు పడిపోయా యని అన్నారు. ఈ రోడ్డు మరమ్మత్తు కోసం ప్రజలు అధికార పార్టీలకు కొన్ని సంవత్సరాల పాటు విన్న విస్తూ వస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో రోడ్డును బాగు చేస్తామని మాటలు చెప్పి దాటవేసు కుంటూ పోతున్నారు. ఈ రోడ్డుపై వాహనాలు నడపాలంటేనే భయప డుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం గతంలో ఉన్నవారు ఇప్పుడు ఉన్నటువంటి వారు ఎవరు కూడా ఈ రోడ్డు సమస్యను పట్టించుకోకపోవడం వలన రోడ్డు మరమ్మత్తు పనులు జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డును మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం ప్రభుత్వ అధికార యంత్రాంగం



చాలాసార్లు పనిచేస్తామని ఎన్నికల సమయంలో కొలతలు కూడా తీసుకుంటున్నారు. కానీ ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ రోడ్డు వైపున చూసిన పాపాన పోలేద న్నారు. గ్రామంలోని ప్రజలతో సంతకాలు సేకరణ చేసిన పత్రులను అధికారుల దృష్టికి తీసుకువెళతా మని స్పందించిన అధికార యంత్రాంగం వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభిం చినట్లయితే ప్రజలందరిని సమీక రించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి ఎస్‌కే అన్వర్, పెండ్యాల సారయ్య, శాఖ కార్యదర్శులు మంకాల శ్రీనివాస్, బస్కె మొగిళి, సభ్యులు నీరటిబాల కొమురు, వార్డు సభ్యులు బుడికె రవి, సోములు, కడుతూరి రవి, గోనె మల్లారెడ్డి, ఆగారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## మెస్‌చార్జీలు పెంచడం హర్షనీయం



నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

సంక్షేమ వసతి గృహాలు, గురుకులంలో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. సంక్షేమ వసతి గృహాలలో, సాంఘీక గిరిజన జ్యోతిరావుపూలే మైనార్టీ గురుకుల పాఠశాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మెస్ చార్జీలు పెంచాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారం ద్వారా సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి సార్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థుల యొక్క సమస్యలు తీర్చడానికి నిన్న మంత్రి వర్గ ఉపసంఘం కేబినేట్‌లో సంక్షేమ వసతి గృహాలు చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతున్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపినందుకు ఏబీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, శ్రీకాంత్, ప్రమోద్, వినయ్, రవి, మోహన్, ప్రసాద్, అజయ్, ప్రశాంత్, పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ సర్కార్

నర్సంపేట, మార్చి 02, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రజలు నిత్యం వాడుతున్న గ్యాస్ ధరలు పెంచడానికి నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పట్టణ కమిటీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలిలో అమరవీరుల స్థూపం దగ్గర ఖాళీ సిలిండర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాగెలి వెంకట్ నారాయణ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తుందని విమానాలలో వాడే ఇంధనము రేటు తగ్గించి మధ్యతరగతి పేద ప్రజలు వాడే గ్యాస్ రేట్లను పెంచడం మోడీ ప్రభుత్వం ఎవరి పక్షాన ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చినప్పుడు సిలిండర్ ధర 400 రూపాయలు ఉంటే ఈ రోజు 1200 రూపాయలకు పెంచారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ లీడర్ నల్ల మనోహర్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటి కిషన్, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,



పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి, యువజన పట్టణ అధ్యక్షుడు రాయిడి దుశాంత్ రెడ్డి, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు వాసం కరుణ, ఉపాధ్యక్షులు పి యాదగిరి, వెంకటేశ్వర్లు, నాయకులు నాగిరెడ్డి సాలయ్య, సాంబయ్య, కొన్ని ఎర్లు దార్ల రమాదేవి, జుర్రు రాజు, రాయిడి కీర్తి, దేవరాజు తిరుమల, గంధ రజిత తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ మొద్దులతో మండల కేంద్రంలోని వరంగల్, నల్లబెల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం మోపుతున్నారన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవుడు కొనలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు ఊరటి మైపాల్‌రెడ్డి, శంకేషి కమలాకర్, గుండెకారి రంగారావు, మామునూరి సుమన్, యాదగిరి సుభాకర్, దొనపాటి జనార్దన్‌రెడ్డి, కూస రమేష్, అశోక్, సురేష్, పోలోజు లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపురంలో...

మండలంలోని బుదరావుపేట గ్రామంలో నర్సంపేట మహబూబాబాద్ ప్రధాన రహదారిపై కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గ్యాస్ మొద్దులతో పెద్ద ఎత్తున ఆందోళన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటనర్సయ్య, మండల పరిషత్ అధ్యక్షులు వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కుందనపెల్లి శైలజ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వ ర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం నెక్కొ ండ మండల కేంద్రంలో నిర్వహి ంచిన నిరసన కార్యక్రమం నడిరోడ్డు పై గ్యాస్ బండలతో నిరసన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, నెక్కొండ మండల జడ్పిటిసి సరోజ హరికిషన్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, రైతుబంధు జిల్లా నాయకులు చల్ల చెన్నకేశవరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయ కులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురిజాలలో కంటివెలుగును ప్రారంభించిన సర్పంచ్



నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గొడిశాల మమత సదానందం బుదవారం ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజన, ఎంపిటిసి బండారి శ్రీలత, వార్డు మెంబర్ ముదురు కోమల, పంచాయతీ కార్యదర్శి దక్క రాజమౌళి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడల ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన మహిళలు కబడ్డీలో మొదటి స్థానం గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యాన్ని స్నేహ భావాన్ని పెంపొందిస్తుందన్నారు. ప్రతి మహిళా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళలు తలుచుకుంటే ఏ పనినైనా సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి, ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, కూస రమేష్, మేరుగు రాంబాబు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, రవికుమార్ మహిళలు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరకు ప్రభబండ్లు కట్టవద్దు

దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త

గీసుగొండ మండలం కొమ్మాల జాతరకు ప్రభబండ్లను కట్టవద్దని నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావి కనిష్క ఫంక్షన్‌హాల్‌లో గురువారం రాజకీయ



పార్టీ నాయకులతో ప్రభ బండ్ల నిషేదంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ నెల 7న కొమ్మాల జాతర జరుగుతుందన్నారు. ఈ జాతరకు గ్రామాల నుండి ప్రభబండ్లను ఎవరు కట్టవద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో జాతరకు వెళ్లాలన్నారు. రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ సూర్యప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో నియోజక వర్గం వెనుకంజ

**అభివృద్ధిని పట్టించుకోని సీతక్క**

**రాష్ట్రంలో కుటుంబ పాలనతో ప్రజలకు నష్టం**



మంగపేట మార్చి2, ప్రభాతవార్త

ములుగు నియోజక వర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, బిజేపీ శక్తీ కార్నర్ మీటింగ్‌లు విజయవంతం చేసిన నాయకులను, కార్యకర్తలకు ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగపేట మండల కే ంద్రంలో బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు లోడె శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈకార్యక్రమానికి చింతలపూడి భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడారు.

భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జరుగుతున్న శక్తీ కేంద్రం కార్నర్ సమావేశాల ముఖ్య పూర్తి వివరాలపై సమీక్షలు నిర్వహి స్తూ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ములుగు నియోజక వర్గ అభివృద్ధి కుంటు పడుతుందని 2సార్లు ఎమ్మెల్యేగా చేసిన సీతక్క నియోజక వర్గానికి ఎటువంటి నిధులను మంజూరు చేయించ లేకపోయారని స్థానిక సమస్యలను గాలికి వదిలేసి వేరే ప్రాంతాల్లో తిరుగుతున్నారే తప్ప ములుగు అవృద్ధిపై శ్రద్ధ పెట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఎన్నో ఆశల తో ఏర్పడిన తెలంగాణా ఆశయాలు టిఆర్ఎస్ ప్రభుత్వం కాళ్ళ క్రింద నలిగి పోతున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం పూర్తిగా సామా న్య ప్రజల దృష్టిలోకి వెళ్లిందని ఆశపడి ఆలోచి ంచి కొట్లాడి తెచ్చుకు న్నటు వంటి తెలంగాణా కేవలం కేసీఆర్ కుటుం బ పాలు అయ్యింద ని ప్రజలు అందరూ గమనించి బిజేపీకి మద్దతు ఇస్తున్నారని రాబో యే సార్వత్రిక ఎన్నికల్లో తప్ప కుండా ములుగులో బిజేపీ అభ్యర్థి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు కులమత భేదాభి ప్రయాలు లేకుండా బిజేపీ పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని పిలుపు నిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో బండి సంజయ్ నాయక త్వంలో, బిజేపీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటగా ఉచిత విధ్య, వైద్యంపై హామీలు ఇచ్చిన మేరకు ప్రజలకు సేవ చేస్తామని చేప్పారు. సామా న్యులు బాగుపడాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే కేవలం బిజేపీతోనే అది సాధ్యమన్నారు. కేంద్రంలో బిజేపీ ఉన్నటువంటి 15వ ఆర్థిక ప్రణాళిక ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులను కెటాయిస్తూ ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిస్తామని తెలంగాణాలో కూడా అధికారంలోకి వస్తే డబుల్ ఇంజన్ సర్కారుతో అధిక నిధులు కెటాయి స్తామని ఆయన పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి క్రిష్ణ, నియోజక వర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, రాష్ట్ర పాలసీ మరియు రీసెర్చి కన్వీనర్ భూక్యా రాజూ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల క్రిష్ణ, పార్లమెంట్ కోకన్వీనర్ తక్కళ్ళపల్లి దేవేందర్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి వాసుదేవరెడ్డి, సాంబశివారెడ్డి, కొత్త సురేందర్,

# వేసవిలో పశు సంరక్షణ బాధ్యతలు పాటించాలి

**జిల్లా పశు వైద్యాధికారి డా. విజయ భాస్కర్**



వెంకటాపూర్, మార్చి 2, ప్రభాతవార్త :

వేసవికాలం లో పశువుల సంరక్షణకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా. విజయ భాస్కర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో పశువైద్యాధికారి డా. నటరాజ్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. విజయ భాస్కర్ మాట్లాడుతూ పశువులు సరైన సమయంలో ఎదుగుదల ఉండేలా చూడాలని, వాటికి కృత్రమ గర్భధారణ చేయించి చూడు నిలిచేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులను గుర్తించి సరైన సమయంలో చికిత్స చేయించాలని సూచించారు. గొర్రెలు, మేకలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందు త్రాగించాలని తెలిపారు. దీనివలన అవి సకాలంలో ఎదుగుదలకు వచ్చి రైతులకు లాభదాయకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ఏడి డా. కరుణాకర్, పశువైద్యాధికారులు డా. నరసింహ, డా. రాజశేఖర్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది వేణు, రాజేందర్, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఏటూర్‌నాగారం, మార్చి 2, ప్రభాతవార్త:

కేంద్రంలో ప్రధాని మోడి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు అధ్యక్షత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చింతలపూడి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బండి సంజయ్ నేతృత్వంలో జరుగుతున్నటువంటి కార్నర్ మీటింగ్స్ విజయవంతం కావడంతో ప్రతి బూత్ అధ్యక్షులు కమిటీలు బలోపేతం చేయాలని రాబోయే ఎలక్షన్స్‌లో బిజెపి జెండా ఎగరవేయాలని అందుకోసం ఇంటింటికి మనదేశ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ములుగు నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యేను గెలిపించుకునే విధంగా మనంమంతా కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, పార్లమెంట్ కన్వీనర్ తక్కళ్లపల్ల దేవేందర్, సిరికొండ రవీంద్రాచారి, తెలంగాణ పాలసీ రీచార్జి ఇంచార్జి భూక్యా నాయక్,జిల్లా నాయకులు జవహర్ , జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా నాయకులు చెరుకుల గోపి, మండల ఉపాధ్యక్షులు వినుకోళ్ల చక్రవర్తి, శక్తి కేంద్రం ఇంచార్జి వావిలాల జనార్ధన్, ఎలుక పెల్లి శ్రీనివాస్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్, బూత్ అధ్యక్షులు మాదరి కృష్ణ, రాకేష్, గుడిసెల ప్రకాష్, పడిదెల సుందర్, జనగాం హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సాంఘీక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం నుండి వచ్చిన మెటీరియల్ మాజీ జడ్పీటీసీ ప్రస్తుత ఎంపీటీసీ కోడి అంతయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ రజనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నకాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్ రావు థాక్రే



వెంకటాపూర్, మార్చి 2, ప్రభాతవార్త :

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాల యంలోని రామ లింగేశ్వర స్వామిని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మాణిక్ రావు థా క్రే గురువారం దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క తో కలిసి రామప్ప దేవాలయానికి రాగా ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికి రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప శిల్ప సంపద అమోఘమని, అద్భుతమని యునెస్కో గుర్తింపు రావడం సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికారంలోకి రావడం ఖాయమని, రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఐఏసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, వేణుగోపాల్ శర్మ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రా రెడ్డి, టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## నల్లెల కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించిన

**కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు ఇంచార్జీ మాణిక్ రావు థాక్రే**



ములుగు, మార్చి 2, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమార స్వామి మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్ రావు థాక్రే, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్కతో కలిసి ఆయన కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. మొదటి ఆయన నల్లెల కుమార స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బాస్ ఫోటో స్టూడియో, ఫ్లెక్సీ సెంటర్ ప్రొప్రైటర్ భద్రి ఆధ్వర్యంలో కుమారన్న స్మృతి గీతాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాణిక్ రావు థాక్రే మాట్లాడుతూ నల్లెల కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీ తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. కుమార స్వామి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

## హాజరైన భక్తులు, భక్తులకు అన్నధానం... పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

**మంగపేట మార్చి2, ప్రభాతవార్త**

కమలాపురం బిల్ట్ కాలనీలో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణం కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమాలను తిలకించారు. ఉదయం నుండే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 10గంటలకు కళ్యాణ కార్యక్రమాన్ని పూజారులు ప్రతాపురం శ్రీనివాసా చార్యులు, వంశీకుమారా చార్యులు, కలకోట గోపాలా చార్యులు ప్రారంభించారు. ఉదయం నుండే స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు అభిషేకం కార్యక్రమాలను చేసిన పూజారులు ఉదయం 10గంటలకు శ్రీపద్మావతి, అలివేలుమంగా - సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రారంభించారు. కొందరు భక్తులు కళ్యాణం కార్యక్రమంలో కూర్చున్నారు. మధ్యాహ్నం 1గంటల వరకు కళ్యాణం పూర్తి కావడంతో భక్తులకు ఉత్సవ విగ్రహాలను దర్శించుకున్న అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాధాలను అందించారు. అప్పటికే ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాధాన్ని భక్తులకు అందించారు. కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ధన, వస్తు రూపేనా చందాలు ఇచ్చి కళ్యాణం విజయవంతం అయ్యో విధంగా సహకరించిన



వారికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.





# కేజీవిబి పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**నెక్కొండ, మార్చి 02, ప్రభాతవార్త**

పెద్దకొర్పోలు జెడ్పీఎస్ఎస్.ఎంపిఎస్ కేజివిబి పాఠశాలలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి సందర్శించారు.జెడ్పీఎస్ఎస్ స్కూల్‌లో 10వ తరగతి 7వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్‌లో జరగనున్న పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి అనే విద్యార్థులకు సూచనలు చేశారు.టీచర్ల హాజరు పట్టిక చూశారు.అలాగే ప్రైమరీ స్కూల్‌లో మధ్యాన భోజనం పిల్లలతో కలిసి భోజనం చేశారు.కేజివిబి లో టీచర్ల హాజరు పట్టిక చూశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్ పాషా, మండల విద్యాశాఖ అధికారి రత్నమాల పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్ ధరలపై నిరసన కార్యక్రమాలు

## నడికూడ మండలంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి... బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చందు

**నడికూడ,ప్రభాతవార్త:**



పెరిగిన వంట గ్యాస్ ధరలపై నడికూడ మండలంలో శుక్రవారం చేపడుతున్న నిరసన కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు పాల్గొని విజయవతం చేయాలని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెరిగిన వంట గ్యాస్ ధరలు సామాన్యులకు భారం అవుతున్నాయి.ఇప్పటికే పెరుగుతున్న నిత్యవసర సరుకులతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు సామాన్యులు గ్యాస్‌ను కొనలేని పరిస్తితి ఉంది.ప్రస్థుతం కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతూ తీసుకున్న నిర్ణయంతో సామాన్యులపై మరింత భారం కానుందని ఆయన పేర్కొన్నారు.ప్రస్థుతం కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డివిరుస్తుందని పెరిగిన ధరలకు నిరసనగా అన్ని నియోజక వర్గాల్లోని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు నిసరన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పరకాల నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిదులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పరకాల నియోజక వర్గం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు నడికూడ మండల కేంద్రంలో నిరసన కార యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పేదోళ్ల గుండెల్లో మంటపెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి2 ప్రభాతవార్త :**

గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ పేదల ఉసురు పోసుకుంటున్న కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు రూ.50 పెంచడాన్ని వ్యతిరేకిస్తూ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలోడివిజన్‌కేంద్రంలో జాతీయ రహదారిపై గురువారం నిర్వహించిన రాస్తారోకోలో ఇందిర పాల్గొని గ్యాస్ సిలిండర్‌ను ఎత్తుకుని నిరసన తెలిపారు. పేదల సంక్షేమంపై బీజేపీ ప్రభుత్వం తిలోదకాలిచ్చిందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌కు మహిళలపై ప్రేమ ఉంటే గ్యాస్ సిలిండర్‌ధరపై సగం ఖర్చు భరించాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ హయాంలోనే గ్యాస్ ధరలు రూ.450 ఉన్నాయని, బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి బలహీన వర్గాల నడ్డి విరుస్తుందని ఎద్దేవా చేశారు. సోనియమ్మ తన పుట్టిన రోజున తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, రాజయ్య పుట్టిన రోజుకు నియోజకవర్గ ప్రజలకు ఏమి ఇస్తాడో చెప్పాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అమృతరావు, రఘునాథపల్లి ఎంపీటీసీ మేకల వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ చందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, రాష్ట్రనాయకులు లింగాజీ, కీసర దిలీప్‌రెడ్డి,కోరుకొప్పుల మహేందర్, సింగపురం నాగయ్య పాల్గొన్నారు.



# రాష్టంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

## సోషల్‌మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్వర్లు

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 02:**

తెలంగాణ రాష్టంలో రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్వర్లు అన్నారు. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపిని ప్రజలు అక్కున చేర్చుకుని అధిక మేజారిటీని కట్ట బెట్టిన సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి భలోపేతం కావడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ భగీరధ ప్రయత్నం ఆయన సంకల్ప ధీక్ష అని అన్నారు.



ఆయా రాష్ట్రాల్లో గెలిచిన శాసన సభ్యులకు వారి విజయానకి కారకులైన జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, నరేంద్ర మోడీకి ఆయా రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షాల కుట్రలకు కుతంత్రాలకు లోబడకుండా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన పాలన అందించే బిజెపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన స్థానికి కార్పోరేటర్

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 02:**

హసన్‌పర్తి మండలం 66వ డివిజన్‌లోని స్థానిక సమస్యలపై గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను కలిసి చర్చించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో కొంతమేరకు సమస్యలు మిగిలి ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోయానని అన్నారు. ముఖ్యంగా రానున్నది ఎండాకాలం కాబడంతో ముందస్తు నీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నడుస్తున్న వాటిలో రిఫేర్‌లు ఏమైనా ఉంటే ముందస్తు అధికారులను పురమాయించాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబందిత అధికారులను ఆదేశించారని ప్రజాసమస్యలను తీర్చడంలో ఎమ్మెల్యే ముందుంటారని ఈ సంధర్భంగా డివిజన్ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

## పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా ధర్నా



**వర్ధన్నపేట(ఐనవోలు),మార్చి02,ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.గురువారం పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడు బ్రతికే అవకాశం లేకుండా పోయిందని కే ంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిక విధానాలను మార్చుకోవాలని సూచించారు.అంతర్జాతీయ మారె ్కట్లో చమురు ధర పెరిగిందనే సాకుతో గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్‌పై కే ంద్రం తరచూ ధరను పెంచుతూ తగ్గినప్పుడు మాత్రం ధరను తగ్గించకుండా పేదవాడిపై గా ్యస్ బండ భారాన్ని పెంచి దోచుకుంటున్నారన్నారు.అనంతరం వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి పక ్కన వంటావార్పు చేసి నిరసన తెలిపారు.కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,జడ్పీటీసీ మార్గం బిక్షపతి,ఎంపీపీలు అప్పారావు,మార్నేని మధుమతి,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ,వైస్ పర్సన్ ఎలేందర్‌రెడ్డి,కార్పొరేటర్లు రాధికరెడ్డి,ఈదురి అరుణ,సులోచన,బండి రజినీ,మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి,పోలేపల్లి శంకర్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్లు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

## నగర మేయర్ గుండు సుధారాణి

## జూమ్ సమావేశంలో పాల్గొన్న మేయర్, కమీషనర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చిన్నారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం లండన్ స్కూల్ ఆఫ్ ఎకానమి అకాడమీ ఆధ్వర్యంలో అర్బన్ 95 అనే అంశంపై ఏర్పాటు చేసిన జూమ్ మీగింట్లో వివిధ దేశాల నుండి 114 మంది మేయర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నగర మేయర్ గుండుసుధారాణి, కమీషనర్ ప్రావీణ్య, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. దీనిలో భాగంగా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అర్బన్ 95 అకాడమీ ద్వారా 7 సెషన్స్ నిర్వహించి, దీనిలో పాల్గొని అత్యుత్తమంగా ప్రదర్శించే పది నగరాలను ఎంపిక చేసి లండన్ నగరానికి ఆహ్వానించే అక్కడ పిల్లలు సౌకర్యార్థం వారి సమగ్ర అభివృద్ధికి కల్పించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై అధ్యాయం చేయడం జరుగుతుంది. నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ పీ.ప్రావీణ్య, జూమ్ మీటింగ్లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడ్జెట్లో పది శాతం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం



వల్ల వరంగల్ మహానగరంలో పార్కులు ఓపెన్ స్పేస్లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నిరుపయోగకరమైన వస్తువులతో నగరంలోని స్లం ఏరియాలో 56 గుంటల్లోపే పిల్లల కొరకు చిట్టి పార్కును ఏర్పాటు చేసి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అఫైర్స్ ద్వారా జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం జరిగిందని వారు వివరించారు.

# మోడరన్ ధోభి ఘాట్లను ఏర్పాటు చేయండి

## సీడీఎంఎ డా.సత్యనారాయణ

## రాష్ట్రంలోని మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్

ప్రభాతవార్త- పోచమ్మమైధాన్: గ్రేటర్ నగర మున్సిపాలిటీలలో మాడ్రన్ ధోబి ఘాట్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని కమీషనర్ అండ్ డైరెక్టర్ మున్సిల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కోరిన విధంగా పూర్తి చేయుటకు పది అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీలో మాడ్రన్ దోభిఘాట్ ఉండాలని ఉద్దేశంతో రజకుల అభ్యున్నతి కొరకు రెండు కోట్లతో ఒక్కొక్క ధోబిఘాట్ ఏర్పాటు చేయుటకు గాను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 282 కోట్లు మంజూరు చేయడం జరిగిందని వెంటనే స్థలాలను సేకరించి మోడరన్ ధోబీ ఘాట్‌లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కల నుండి రక్షణ నిమిత్తం ప్రభుత్వం జారీ చేసిన గైడ్లెన్స్‌లను తూచా తప్పకుండా పాటించి దానికి అనుగుణంగా చర్యతు తీసుకోవాలని ప్రజల్లో పిల్లలలో అవగాహన కల్పించాలని కుక్కల కొరక నీతి తోటలు ఏర్పాటు చేయాలని చికెన్ మటన్ వ్యర్థాలు దుకాణాల యజమానులు బయటపడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మొదటి విడుతలో ఏర్పాటైన బస్తీ దావఖానాలను ప్రారంభానికి సిద్దం చేయాలని, రెండో విడుతల్లో నిర్మిస్తున్న దవాఖానాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రవీణ్య, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, ఎస్ఈకృష్ణరావు, సీహెచ్ ఓ శ్రీనివాసరావు, బయాలజీస్టు మాధవరెడ్డి, ఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్, వెటర్నరీ అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# డిఎంహెచ్‌వోను సన్మానించిన టిఎన్జీవోస్ నాయకులు




వరంగల్ ప్రభాతవార్త మార్చి 02: వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాజీపేట వెంకటరమణను గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జెల రామ్‌కిషన్ అధ్వర్యంలో నాయకులతో కలిసి సన్మానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ రిజ్వీ, కమీషనర్ శ్వేతా మహంతిలు సంయుక్తంగా సన్మానించడం జరిగిందని అన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పిర్యాదు చేయడానికి వచ్చిన మల్లయ్య అనే వ్యక్తి గుండె పోటుతో స్పృహ తప్పిపోవడంతో విధుల్లో బాగంగా అక్కడే ఉన్న డిఎంహెచ్‌వో నిర్వహిస్తున్న కాజీపేట వెంకటరమణ తక్షనమే సిపిర్ సిస్టం ద్వారా గుండెకు ఊపిరి కల్పించి ప్రాణాపాయం నుండి కాపాడి మేరుగైన వేద్యం కోసం హస్పత్రికి తరలించడం జరిగిందని అన్నారు. అత్యవసర సమయంలో సిపిర్ సిస్టం మెరుగైనదని రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించే పరిస్థితులు రావడం నిజంగా కాజీపేట వెంకటరమణ వృత్తిపట్ల ఆయనకున్న అంకిత భావానకి నిధర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కోశాధికారి పాలకుర్తి సధనాందం, అదనపు డిఎంహెచ్‌వో డా.సుధాకర్ సింగ్, డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డా.మధుసుధన్, డా.గోపాల్ రావు, జిల్లా సంయుక్త కార్యదర్శులు త్రివేణి, వంగ రవిందర్, మెడికల్ ఫోరం అధ్యక్షులు మిడిశెట్టి శ్రీనివాస్, ఎంజిఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, రమేశ్, కోశాధికారి నాగేశ్వరరావు, మెడికల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు దాధిక, పృధ్వి, రజినికాంత్, నర్సంపేట యూనిట్ ఉపాధ్యక్షులు రామలింగయ్య, ప్రతాపగిరి ప్రసాద్, ప్రకాశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి రెండూ తోడుదొంగలే

## కారూ కమళం ధోబూచులాడుతున్నాయి

## ఇద్దరూ సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారు

## ప్రతి విమర్శలతో ప్రజలను మోసం చేస్తున్నారు

## మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు

వరంగల్ ప్రభాతవార్త మార్చి 02: దేశంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇద్దరూ తోడు దొంగలేనని నేను కొట్టినట్టు చేస్తా నువ్వు అరిచినట్లు చేయి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. గురువారం నగరంలోని 37వ డివిజన్‌లో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్థానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే లాభాలను వివరించారు. ఈ సంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ ధేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకూదనేధి బిజేపి సిద్ధాంతమని అందుకే బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందంతో



వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇందుకు నిధర్శనం నాలుగు సంవత్సరాల కాలంగా బిజేపి రాష్ట్ర అధ్యక్షుడుతో పాటు రెండవ శ్రేణి నాయకులు కెసిఆర్‌ను జైల్లో వేస్తామని ఏన్నో వేధికల సాక్షంగా విమర్శించారని ఈ మధ్యకాలంలో ఉప్పు నిప్పులా వ్యవహరించే గవర్నర్ అసెంబ్లీ సమావేశాల్లో బట్టబయలు అయ్యిందని అన్నారు. రెండు పార్టీలు ఇటు రాష్ట్రంలో అటు ధేశంలో ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మతాల మధ్యన చిచ్చులు పెట్టినా రాష్ట్రాల మధ్యన చిచ్చుపెట్టినా ప్రజలు ఎవరు ఏంటనేది తెలుసుకున్నారని అన్నారు. వరంగల్ తూర్పులో నాలుగేల్లుగా జరిగిన అభిఆవృద్ధి ఏం లేదని తూర్పు ఎమ్మెల్యే ప్రజల సమస్యలకుంటే అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకోడానికే సరిపోతుందని హెద్దేవ చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేసిఆర్ కుటుంబం చుట్టూ ప్రదక్షణలు చేయడానికే ఎమ్మెల్యేకు సమయం సరిపోతుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన స్వపక్షం ప్రతిపక్షం తేడాలేకుండా అక్రమ కేసులు పెట్టిస్తూ అధికార దర్వినియోగం చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కెసిఆర్‌ను గెలపించి తప్పు చేశామని భాదపడుతున్నారని ఇప్పుడు తప్పుచేసే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని రానున్న ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో నిర్ధారణ చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గ ప్రజలు కాలని వాసులు నాయకులు కార్యర్తలు కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# అంకిత భావంతో పన్నుల వసూళ్ళలో వేగం పెంచండి

## పన్నుల విభాగ ఇంన్చార్జి అదనపు కమీషనర్

## ఆర్‌వోలు, ఆర్‌ఐలతో పన్నుల వసూళ్లపై సమీక్ష



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: బల్దియా అధికారులు సిబ్బంది అంఖితభావంతో పన్నుల వసూళ్లు చేస్తే నిర్ధారించిన అక్ష్యాన్ని సాధించాలని బల్దియా పన్నుల విభాగం ఇంచార్జి అదనపు కమీషనర్ అనీషూర్ రషీద్ అన్నారు. గురువారం ప్రధాన కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో డిప్యూటి కమీషనర్‌లు శ్రీనివాసరెడ్డి, జోనాతో కలిసి పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అదనపు కమీషనర్ మాట్లాడుతూ కమీషనర్ ఆదేశానుసారం పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించడం జరుగుతున్నదని, పన్నులు చెల్లించడానికి కేవలం 29 రోజులే గడువు ఉన్నందున ప్రణాళికాబద్దంగా పన్నుల వసూలు జరగాలని ఇందుకోసం బల్దియా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పన్నుల వసూళ్లకు 11 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో బృందంతో ఐదు గురు సభ్యులు ఉంటారని ఆర్‌వో,ఆర్ఐ, బిల్ కలెక్టర్లకు రోజువారి లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం నుండి పన్నులపై ఎలాంటి వడ్డీ మాఫీ ఉత్తర్వులు రాలేదని ప్రజల సౌకర్యార్థం నగర వ్యాప్తంగా 8 మీ సేవా కేంద్రాలతో పాటు కాశీబుగ్గ కాజిపేట సర్కిల్ కార్యాలయాఒల్ల కూడా పన్నులు చెల్లించవచ్చునని ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా మీ సేవా కేంద్రాలు సిబ్బంది పని చేస్తాయని ఇట్టి సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వోలు సుదర్శన్, యూసుఫోద్దిన్, శ్రీనివాస్, శహజాదిభేగం, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పేద మధ్యతరగతి బ్రతుకులు అతలాకుతలమవుతున్న వేళ ప్రజలకు నిత్యవసర వస్తువైన వంటగ్యాస్ సిలెండర్ల ధరలు భారమై పేదవాడు తినే తిండిపై కూడా భారం పడే విధంగా ఉండకూడదని పెంచిన వంటగ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపుతో వరంగల్ తూర్పు డివిజన్ల కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జిల ఆధ్వర్యంలో పలు సెంటర్లో ఖాళీ సిలెండర్‌లతో భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాలతో గందె కల్పన నవీన్, ముష్కమల్ల అరుణ, సుధాకర్, ఆకుతోట తేజస్విని, శిరీష్, చింతాకుల అనిల్, బాలిన సురేష్, సురేష్, జోషి, కావటి కవిత, వస్కుల బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, 22వ డివిజన్ ఇంచార్జి మావురపు గీత విజయభాస్కర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, గణపతి, కంచర్ల శివ, పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి2 ప్రభాతవార్త :** స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పుట్టినరోజు సందర్భంగా మండలంలోని నమిలిగొండ గ్రామంలోని చర్చిలో బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు మోటం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకప్రార్ధనలు చేయించారు. అనంతరం చర్చిలో చీరలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కోల హరికృష్ణ, సర్పంచ్ ద్యాగల ఉప్పలస్వామి, ఉపసర్పంచ్ రామచందర్, గ్రామ ఇన్‌చార్జి సంపత్‌రెడినడ, గుంటిరాజు, లద్దునూరి ఎల్లమ్మ, నరేష్, సుభాష్‌రెడ్డి, కోలశ్రీను పాల్గొన్నారు.

**- రఘునాథపల్లిలో..:**

మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వారాల



రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రమేష్‌యాదవ్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కార్యదర్శి ముసిపట్ల విజయ్, నాయకులు అరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్, ముక్క పరశురాములు, దొనికల రమాదేవి, శివరాత్రి రాజు, గుడిరాంరెడ్డి, నర్ర అశోక్, కందుకూరి మల్లేశ్, యాదగిరి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**- లింగాలఘణపురంలో..:**

ఎమ్మెల్యే రాజయ్య జన్మదినం సందర్భంగా నియోజకవర్గం ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ రెడపంగి సైదులు ఆధ్వర్యంలో లింగాలఘణపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాసగౌడ్, దిశాకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, సీనియర్ నాయకులు జనగామ యాదగిరి పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ

**- మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

**జఫర్‌గడ్, మార్చి2 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం సామాన్యప్రజలపై పెనుభారం మోపుతుందని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ గురువారం సీపీఐ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి జువారి రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గించకుండా రెండింతలు పెంచి డబ్బున్న సంపన్నులు పయనించే విమానాల చమురు ధరలు తగ్గించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. 70సంవత్సరాల నుంచి లాభమే కానీ నష్టాలు తెలువని ఎల్ఐసీ నేడు 70వేల కోట్లనష్టం వాటిల్లిందని, రూపాయి మారకం విలువ డాలర్‌కు 64నుంచి 83కు చేరిందని ఇదంతా ప్రజలకు, దేశానికి నష్టమే కాని ఉపయోగం లేదని, రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి సీపీఐ కార్యకర్తలు నడుం భిగించాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని వెంకట్‌రెడ్డి,



బీకెఎంయు జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, నాయకులు యాకూబ్‌పాషా, మంద బచ్చయ్య, జాఫర్, అజ్జురి వెంకన్న, రాడపాక ప్రకాష్, కలకోట ప్రభాకర్, శోభ వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బీజేపీ రాక్షస పాలన కొనసాగుతుంది

**- జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి2 ప్రభాతవార్త :** దేశంలో బీజేపీ రాక్షస పాలన కొనసాగుతుందని జనగామ జిల్లా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై గ్యాస్ సిలిండర్లతో నిర్వహించిన రాస్తారోకోలో జడ్పీచైర్మన్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మొండి వైఖరి పేదవారికి శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.



ఇంటివంట గ్యాస్ సిలిండర్‌పై 50రూపాయలు, కమర్షియల్ గ్యాస్‌సిలిండర్‌పై రూ.350పెంచి సామాన్యుని నడ్డి విరుస్తుందన్నారు. నిత్యావసర వస్తువులపై ధరలు పెంచుతూ సామాన్యులు వంట చేసుకునే పరిస్థితి లేదన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, మండల కన్వీనర్ అక్కినపల్లి బాలరాజు, మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యజన్మదిన వేడుకల్లో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పాల్గొని కేక్‌కట చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, జిల్లానాయకులు ఆకుల కుమార్, బీఆర్ఎస్‌వీ నాయకులు లకావత్ చిరంజీవి పాల్గొన్నారు.

# ఈశాన్య రాష్ట్రలలో బీజేపీ ప్రభంజనంతో సంబరాలు

**పాలకుర్తి, మార్చి2 ప్రభాతవార్త :** ఈశాన్య రాష్ట్రాలలో బీజేపీ ప్రభంజనం కొనసాగుతుందని మూడురాష్ట్రాలలో అధికారం దిశగా భారతీయ జనతాపార్టీ అడుగు వేస్తుందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నిర్వహించిన విజయోత్సవ సంబరాలలో భాగంగా బీజేపీ శ్రేణులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు మారం రవి కుమార్, నిరంజన్‌రెడ్డి, రామా రావు, పెనుగొండ సోమేశ్వర్, చిదురాల హరికృష్ణ,వెంక న్న, మహేష్, రాణాప్రతాప్, పట్టణ అధ్యక్షులు సంపత్, అశోక్ పాల్గొన్నారు.






## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి




**పాలకుర్తి, మార్చి2 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని పెంచినందుకు నిరసనగా గురువారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ గ్యాస్ సిలిండర్లతో పాల్గొని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 4,6న నిర్వహించే పరీక్షలకు ఇంటర్ ప్రథమ విద్యార్థులు ప్రతీ ఒక్కరు హాజరుకావాలి

**జనగామ టౌన్, మార్చి2 ప్రభాతవార్త :** ఇంటర్ మొదటిసంవత్సరం విద్యార్థులు ఈనెల 4, 6వ తేదీలలో నిర్వహించే పరీక్షలు తప్పనిసరిగా రాయాలని డీఐఈవో బైరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన నైతికత, మానవీయ విలువలు, 6వ తేదీన పర్యావరణ విద్య పరీక్షలు ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహింబడుతాయని తెలిపారు. మన జిల్లాలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 3240మంది, ఒకేషనల్ విద్యార్థులు 1240మంది ఈ పరీక్ష రాయనున్నారు. ఈ పరీక్షలకు జనరల్, ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు అర్హులు అని తెలిపారు. ఈ పరీక్షలు రాయనట్లయితే వారికి ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ జారీ చేయబడదని, పై తరగతి చదువులకు వారు అర్హులు కారని సూచించారు. అందుకోసం మొదటి సంవత్సరం విద్యార్థులు అందరూ విధిగా పరీక్షలకు హాజరు కావాలన్నారు. అదేవిధంగా గతంలో ఈ పరీక్షలు రాయని వారు కూడా ఈ పరీక్షలకు హాజరు కావచ్చునని, దానికి వారు గతంలో రాసిన పరీక్ష హాల్ టికెట్ లేటెస్ట్ నంబర్‌తో రాయాల్సి ఉంటుందని, దీనికి ఎలాంటి పరీక్షా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి ఘనంగా హోమం, అభిషేకం

**చిల్పూర్, మార్చి2 ప్రభాతవార్త :** శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు గురువారం నిత్యవిధి హోమం, స్వామివారికి అభిషేకం, తీర్థప్రసాద, గోష్టి వేదమంత్రా లతో అక్షకులు



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవాలయ ఈవో ఎన్.వెంకట్రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, వేదాంతం మురళీధర్ ఆచార్యులు, కృష్ణమాచార్యులు, గట్టు కేశవా చార్యులు, గట్టు తేనరంగాచార్యులు, పవన్‌కుమారాచార్యులు, కమిట సభ్యులు పాల్గొన్నారు.

# సీసీరోడ్డు డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసుల వినతి

రఘునాథపల్లి, మార్చి2 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని రెండు, మూడవ వార్డుల్లో సీసీరోడ్డు, డ్రైనేజీకాలువను నిర్మించాలని కోరుతూ కాలనీవాసులు గురువారం పంచాయతీ కార్యదర్శి భాస్కర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఈరెండువార్డుల్లో సరియైన మౌళిక సదుపాయాలు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మురుగు కాలువలు లేకపోవడంతో ఇండ్లలో వారుకున్న నీరు రోడ్డుపైకి వచ్చి రోడ్లు బురదమయంగా మారుతు న్నాయని, దీంతో దోమలబెడద పెరిగి కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నామ మాత్రంగా కాలనీలో సీసీ రోడ్లు మురుగు కాలువలు అసంతృప్తిగా నిర్మించారని అదేవిధంగా శ్రీమహాదేవస్వామి ఆలయంకు వెళ్లాలంటే భక్తులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాలనీలో రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించి ప్రజల కష్టాలను తీర్చాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. యాదలక్ష్మీ, రామభాయి, సాగర్, అజ్మీ, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



చిల్పూర్, మార్చి2 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు బోధన చేశారు. ఈసందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉపాధ్యాయుడిగా కావాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పిల్లలకు చిన్న తరగతుల నుంచే క్రమశిక్షణతోపాటు విద్య, క్రీడలు నిత్య కృత్యంగా చేయాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్లో ప్రధానోపాధ్యాయురాలుగా పి. రోజిత, ఎంఈఓగా బి.ప్రహర్షిణి, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, శ్రీలత, అరుణజ్యోతి, రమాదేవి, స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామికి గురువారం పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమం ప్రారంభం కాగా ఆదివారం స్వామివారి కళ్యాణం జరగనుండగా కనగర్తికి చెందిన కాసర్ల రాజేశ్వర్ రెడ్డిస్వామి-సురేఖ దంపతులు స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలను గురువారం అందజేశారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ కటకం మల్లేశం, ఏనుగుల లచ్చిరెడ్డి, దామోదర్‌రెడ్డి, ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యులు పాల్గొన్నారు.

# ఈశాన్య రాష్ట్రాల్లో బిజేపీ గెలుపు

## సంబరాలు జరుపుకున్న బిజేపీ నాయకులు

మంగపేట మార్చి2, ప్రభాతవార్త : ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ 3రాష్ట్రాల ఎన్నికల్లో బిజేపీ ఘన విజయం సాధించడంతో మంగపేట మండల కేంద్రంలో బిజేపీ నాయకులు టపాసులు కాల్చి బిజేపీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. రానున్న ఎన్నికల్లో గోల్కోండ కోటపై కాశాయం జెండా ఎగుర వేస్తామని బిజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి క్రిష్ణ, ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మరోసారి బిజేపీ గాలి వీస్తుందని గురు వారం బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు లోడె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఈశాన్య రాష్ట్రాల్లో బిజేపీ గెలిచిన సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకు కున్నారు. ఈకార్యక్రమంలో బిజేపీ నాయకులు తాటి క్రిష్ణ మాట్లాడుతూ త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో 3రాష్ట్రాల్లో బిజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజేపీ పని చేస్తుందని అన్నారు. ఈరోజు ఈశాన్య రాష్ట్రాలపై బిజేపీ జెండా ఎగుర వేయడం శుభపరిణామం అన్నారు. ప్రధాని మోడీ చేస్తున్న పని తీరుకు ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలుకుతు న్నాయి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల, పాల్గొన్నారు.



పాలకుర్తి వార్త

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి



చిల్పూర్, మార్చి2 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సరిత బాలరాజ్, రంజిత్‌రెడ్డి, రమేష్‌నాయక్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోడను బైక్ ఢీకొని యువకుడి మృతి



జఫర్‌గడ్, మార్చి2 ప్రభాతవార్త : మండలంలోని కోనాయిచలం గ్రామానికి చెందిన చంద రమణ (21) బైక్ అదుపుతప్పి గోడను ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందినట్లు ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... కోనాయిచలం గ్రామానికి చెందిన రమణ, అనిల్ ఇద్దరు మండలంలోని ఓబులాపురం గ్రామంలో జరిగిన మిత్రుడి పెళ్లికి వెళ్లి తిరిగి వెళ్లుతుండగా ఓబులాపురం క్రాస్‌వద్ద బండి అదుపుతప్పి ఎదురుగా ఉన్న గోడకు ఢీకొట్టిన వెంటనే రమణ అక్కడికక్కడే మృతి చెందగా అనిల్ తీవ్రంగా గాయపడగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 108 ద్వారా అనిల్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. రమణ తల్లి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బోరు మోటార్ ప్రారంభించిన నాయకులు



ముస్తాబాద్, ప్రభాతవార్త : మండలంలోని పోతుగల్ గ్రామం లో ఒడ్డెర కాలనీ వాసుల నీటి కష్టాలు తీర్చడం కోసం మండల పరిషత్ నిధులతో బోరు మోటారు ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతంరావుతో కలిసి మాజీ వైస్ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ మోటార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోతుగల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో అన్ని రంగాల్లో ముందుంచుతామని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కేటిఆర సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేపాక బాలనర్సు, విద్యాధర్‌రావు, గీస శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం డబ్బులేవీ!



**ఎనిమిదేళ్లుగా ప్రీమియం**

**సొమ్ముకు మహిళల ఎదురు చూపు**

**పథకం రద్దుచేసిన ప్రభుత్వం**

**లబ్ధిదారుల డబ్బులు తిరిగి చెల్లించని వైనం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

అభయహస్తం పథకం కింది చెల్లించిన ప్రీమియం డబ్బులు లబ్ధిదారులకు ఇంకా ఇవ్వడం లేదని మహిళలు ఎదురు చూస్తున్నారు.కరకగూడెం మండలంలో సుమారు 1688 మంది అభయహస్తం ప్రీమియం డబ్బులను చెల్లించి ఉన్నారు.ఇందులో అందరు సామన్య కుటంబాలకు చెందివారే,అభయహస్తం పథకాన్ని ప్రభుత్వం రద్దుచేసి 8 ఏళ్లు గడిచింది,ప్రీమియం రూపంలో ప్రజలు చెల్లించిన డబ్బును తిరిగి ఇస్తామని అప్పట్లో ప్రకటించింది.డబ్బు చెల్లించిన వారి వివరాలు కూడా సేకరించిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ డబ్బును తిరిగి చెల్లించ లేదు. దీంతో ఆ డబ్బుకోసం మహిళసంఘాల సభ్యులు ఎదురుచూపులు తప్పడం లేదు..

**ఆరేళ్ల పాటు ప్రీమియం చెల్లించారు.**

హహిళా సంఘాల సభ్యులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరుతో భీమా పాలసీ పథకాన్ని ప్రవేశ పెట్టింది.ఈ పథకం కింద 18 ఏళ్ల నిండిన మహిళ మొదలుకొని 58 ఏళ్లలోపు వారు అర్హులు వారంతా ఏటా రూ 385 చెప్పున ప్రీమియం చెల్లించేలా పథకాన్ని అమలులోకి తెచ్చింది ప్రీమియం చెల్లించిన మహిళకు 60 ఏళ్ల నిండన తర్వాత జీవించి ఉన్నంతకాలం ప్రతీ నెలరూ.500 పింఛన్ రూపంలో వస్తుంది.ఒక వేళ ఆమె చనిపోతే ఆమె కుటుంబానికి చెందినవారికి(నామినీకి) రూ.30 వేలు వచ్చేలా పథకం అమలు చూశారు.దీంతో మహిళలు ఆరేళ్ల పాటు ప్రీమియం చెల్లించారు..

**మండలంలో 1688 మంది సభ్యులు**

కరకగూడెం మండలంలో సమారు 1688 మంది మహిళలు అభయహస్తం ప్రీమియం చెల్లించారు.అందులో ఎక్కువ మంది వృద్ధులే ఉన్నారు వారు కూలి పనికి కూడా వెళ్లలేని స్థిలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి అభయ హస్తం ప్రీమియం సోమ్ము చెల్లిస్తే తమ అవసరాలకు ఉపయేగా పడతాయని వేడుకుంటున్నారు..

**పథకాన్ని నిలిపివేసిన ప్రభుత్వం**

2014లో రాష్ట్ర విభజన అనంతరం టీఆర్ఎస్(బీఆర్ఎస్)పార్టీ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చింది ఈ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.మహిళలు చెల్లించిన ప్రీమియం డబ్బులను తిరిగి వారికి చెల్లిస్తామని ప్రకటించింది.అందుకు సంబందించిన వివరాలను కూడా అధికారులు సేకరించింది.అయినా ఇప్పటి వరకు ఆయా మహిళలకు తాము చెల్లించిన ప్రీమియం సొమ్ము అంద లేదు..

**ఆదేశాలు రాలేదు**

**త్రిగుణ ఐకేపీ ఏపీఎం కరకగూడెం..**



అభయ హస్తం పథకం కింద అబ్దిదారులు చెల్లించిన ప్రీమియం డబ్బులను తిరిగి చెల్లించాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు అభయ హస్తం పథకంలో చేరిన వారందరికీ బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ప్రభు త్వం నుంచి ఆదేశాలు వస్తే వారి అకౌంట్లలో తిరిగి జమచేస్తాం మృతి చెందిన వారికి సంభదించిన నామినీల ఖాతాల్లో వేస్తాం .

# పంతులమ్మకు షోకాజ్ నోటీసు జారీ

**- గతంలో కూడా షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆరోపణలు**

**- షోకాజ్‌తోనే సరిపెడతారా... లేక పంతులమ్మను పంపిస్తారా.?**



*చంద్రుగొండ, మార్చి 2 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలం దామరచర్ల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్ నీలావతిపై విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి వెళ్లిన ఘటన వార్తా పత్రికలో శీర్షికపై మండల విద్యాధికారి సత్యనారాయణ స్పందించారు. చంద్రుగొండ కాంప్లెక్స్ హెచ్ఎం ఆనంద్‌కుమార్‌తో నీలావతికి గురువారం షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. ఇదిలా ఉండగా ఇదే పంతులమ్మకు గతంలో కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పట్లో జిల్లా విద్యాధికారి సైతం పంతులమ్మ ప్రవర్తన మార్చుకోవాలని సూచించిన తనను మాత్రం తన పద్ధతి మార్చుకోక పోగా తను ఇష్టం వచ్చినట్లుగా పాఠశాల విధులు నిర్వహిస్తుననట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎనకట ఎవరో చెప్పినట్లుగా పేరుకు మాత్రమే నలగామ రాజు పెత్తనం అంతా నాగమ్మదే అన్నట్లుగా ఆ పాఠశాల హెచ్‌ఎంగా శ్రీరాములు కాగా పెత్తనం అంతా పంతులమ్మదే కావడంతో ఈసాత్రం ఈ పాఠశాల ఉపాధ్యాయులకు సరిపోతుంది. అందుకు ఉదాహరణ పాఠశాల హెచ్ఎం శ్రీరాములు టీసీ క్లాస్‌కు వెళ్లగా పంతులమ్మ విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి వెళ్లిన తీరు చూస్తే కళ్లకు కట్టినట్లుగా ఆ పాఠశాలలో పెత్తనం ఎవరిది నడుస్తుందో కనిపిస్తుంది. ఇదిలా ఉండగా ఇలాంటి పంతులమ్మని వీధుల నుంచి తొలగించాలని తల్లిదండ్రులతో పాటు రాజకీయ నాయకులు డిమాండ్ చేశారు. పంతులమ్మపై మరికొన్ని ఆసక్తికర ఆరోపణలు మండలంలో వినబడుతున్నాయి. అదే పాఠశాలలో పనిచేస్తున్న తోటి ఉపాధ్యాయులతో పాటు మండలంలో పలువురి వద్ద చిటీ పాటలు నడుపుతున్నట్లు సమాచారం. అదే కాక పంతులమ్మ పని పక్కనపెట్టి పక్కన ఉన్న ప్రభుత్వ భూములను క్రయ విక్రయాలు చేస్తూ బాగానే వెనకేసినట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వ భూమిని అతి తక్కువ ధరలకు దళితుల నుంచి కొనుగోలు చేసి ఉమ్మడి జిల్లాలో పలువురికి అమ్మినట్లు పలువురు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి పంతులమ్మను షోకాజ్ నోటీసులతో సరిపెడతారా లేక విధుల నుంచి తొలగిస్తారో వేచి చూడాలా మరి జిల్లా ఉన్నతాధికారులు పంతులమ్మని కనీసం ఆ పాఠశాల నుంచి అయినా పంపిస్తారా ఆశిద్దాం.

**- పంతులమ్మని వెంటనే విధుల నుంచి తొలగించాలి : బహుజన్ ముక్తి పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు నాగేశ్వరరావు**

గురువారం వార్తా పత్రికలో వచ్చిన శీర్షికకు స్పందిస్తూ విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి వెళ్లిన టీచర్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలి ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి టీచర్ ఉండటం వల్ల మిగిలిన వారు కూడా చెడనడ పేరు వస్తుందని అన్నారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు విద్యను నేర్పమంటే



విద్యార్థులు ఇంటికి పంపించి ఆమె విందు భోజనానికి వెళ్లడం దురదృష్టకరమన్నారు. వెంటనే పంతులమ్మని ఇంటికి పంపించాలని డిమాండ్ చేశారు.



## తేనేటి విందుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



కొండ దంపతులు ఇచ్చిన తేనేటి విందుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్యం రావు థాక్రే. యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్‌ను పరామర్శించడానికి నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే, ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి హన్మకొండకు రావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు కొండా సురేఖమురళీధర్ దంపతులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణికం రావు థాక్రే తేనేటి విందుకు ఆహ్మానించారు. అనంతరం జిల్లాలో ఉన్న తాజా రాజకీయ పరిస్థితులపై విశ్లేశించుకున్నారు. ఈ తేనేటి విందులో ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, జిల్లా ఇంచార్జి అండ్ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, టిపిసిసి నాయకులు హెచ్ వేణుగోపాల్, పిసిసి సభ్యులు ఈవి.శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యవిద్యార్థిని ప్రీతి మృతికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి2 :*

సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్, భరోసా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో వైద్యవిద్యార్థిని ప్రీతి మృతికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రాముడు, స్వరూపారాణి, లింగబాబు, సతీష్‌కుమార్, రాందాస్, తస్లీమ్, దశరథం, కృష్ణ, వీరన్న, రాములు, జగన్‌నాయక్, ఎం.సంజీవరావు, ఎండీ.అమీరుద్దీన్, షాబుద్దీన్, ప్రవీణ్, బాషా, అనిల్‌కుమార్, దీపక్, శేఖర్, ముజాఫర్, తిరుపతి, జహీర్‌ఖాన్, ఉపేందర్, యాకూబ్‌పాషా, తులసీ, అజీజ్, లక్ష్మీనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో హాత్‌సే హాత్ జోడో యాత్ర

*పాల్వంచ, మార్చి 2 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణంలోని నవభారత్ గాంధీనగర్‌లో టీపీపీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలను ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. రాహుల్‌గాంధీ యాత్రకు కొనసాగింపుగా నియోజకవర్గంలో తాము యాత్ర చేస్తున్నామని, ప్రజలను ఇంటింటికి వెళ్లి కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. నూకల రంగారావు, జలీల్, బాలు నాయక్, చారీ, రాము నాయక్, గోలియా, ఖాజామియా, కుమార్, యమ్మన భానుతేజ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**-పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఏజెన్సీలోని యువత క్రీడల్లో రాణించాలని పర్ణశాల గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అన్నారు. పంచాయతీ పరిధిలోని గోవిందాపురం గ్రామంలో క్రికెట్ క్రీడపై మక్కువ కలిగిన యువకులు క్రికెట్ ఆడుటకు సరైన బ్యాట్‌లు లేకపోవడంతో గుర్తించిన పర్ణశాల సర్పంచ్ గురువారం గ్రామంలోని యువతకు మూడు క్రికెట్ బ్యాట్‌లను అందించారు. యువజన నాయకులు తెల్లం హరికృష్ణ ఆధ్వర్యంలో యువకులకు ఈ బ్యాట్‌లను అందించారు. గజేందర్, కుర్సం సమ్మయ్య, పాల్గొన్నారు.

# కన్నీళ్లు పెడుతున్న సర్పంచ్‌లు

-చేసిన పనులకు నెలలు గడిచినా బిల్లులు రాకపాయె-అప్పులకు మిత్తిలు కట్టలేక ఉన్నది అమ్మె పరిస్థితి తప్పాదా

మహబూబాబాద్ రూరల్,మార్చి02,ప్రభాతవార్త:

ప్రజలకు సేవ చేయాలనే గొప్ప ఆలోచనతో గత సర్పంచ్ ఎన్నికలలో ప్రజల సహకారంతో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు గ్రామాలల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు రాకున్నా మిత్తిలకు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులకు సర్పంచ్‌లు ఖర్చుచేశారు. ఇది ఇలా ఉండగా గ్రామాలల్లో స్మశానవాటికతోపాటు అంగన్‌వాడీ, బందల్‌దొడ్డి ఇతర చిన్న చిన్న రిపేర్ పనులు చేసి నేలలు గడుస్తున్నా బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాదు కొంతమంది సర్పంచ్‌లు ఎన్నికైన నాటి నుండి ఇప్పటి వరకు చేసిన పనులకు ఏ ఒక్క బిల్లు సక్రమంగా ప్రభుత్వం నుండి రాకపోవడంతో చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేక తాతతండ్రులు సంపాదించిన ఆస్తులను కూడా అమ్ముకొని అప్పులు తీరుస్తున్న సంఘటనలు మహబూబాబాద్ ప్రాంతంలో అనేకం ఉన్నాయి. దీంతోపాటు ఒక గ్రామానికి సీసీరోడ్డు,సైడ్‌కాలువ మరోమైన అభివృద్ధి పనులు మంజూరు అయితే గ్రామపంచాయతీ తీర్మాణం చేసే సమయంలో తప్పనిసరిగా ఉపసర్పంచ్ సంతకంతోపాటు కార్యదర్శి సంతకం కూడా పెట్టాల్సి ఉండగా





వారికి ఇచ్చిన ముడుపులు చెల్లించినంకనే తీర్మాణం బిల్లులుపై సంతకాలు చేస్తున్నారు. మరో పక్క సీసీరోడ్డు మంజూరు అయితే ప్రభుత్వ జీవో ప్రకారం మంజూరైన నివేదికను పంచాయతీరాజ్ అధికారులు ఆ సర్పంచ్‌కు ఎస్టిమెషన్ బిల్లు లేటర్ ఇచ్చే సమయంలో కూడా లక్షకు ఇంత అని అక్కడ చెల్లించిన తర్వాతనే ఆ లెటర్ చేతికి ఇస్తారని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామాలల్లో ఏ ఒక్క చిన్న సమస్య వచ్చినా అధికారులు గాని, ప్రజలు గాని అనేకమంది సర్పంచ్‌కే చెప్పడం సమయానికి ఖర్చులకు డబ్బులేకున్నా అప్పులు తెచ్చి అధికారులు చెప్పిన పని చేసి మళ్లీ పనులకు బిల్లులు పెడితే నెలలలైన మంజూరుకాకపోవడంతో అప్పులపాలు అవుతున్నామని అంటున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు గ్రామాలల్లో చేపట్టాలంటే భయమేస్తుందని సకాలంలో బిల్లులు రావు.. తెచ్చిన అప్పులు తీర్చలేము ఇలాంటి సమయంలో పనులు చేసినా సుఖం లేదని ఇప్పటికే లక్షల్లో అప్పులు తెచ్చి పనులు చేపడితే బిల్లులు రాక ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని, ఉన్నదంతా అమ్ముకొని అనాథలుగా మిగిలిపోక తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బిల్లులు రాక అప్పులపాలవుతున్నాం..**

**-పరకాల వెంకన్న సర్పంచ్ వి ఎస్ లక్ష్మీపురం:**

గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైన సంవత్సర కాలం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం మంజూరుచేసిన పనులను పూర్తి చేశాం.. ఇప్పటికి కొన్ని పనులకు బిల్లులు మంజూరు కాలేదు. అప్పులు చేసి పనులు చేశాం. మిగతా గ్రామాల సర్పంచ్‌లలో కొంతమంది అప్పులు తీర్చలేక ఆస్తులు అమ్ముకుంటున్నారు. పనులు చేయకుంటే అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. ఇలాంటి సమయంలో ఏం చేయాలో అర్థంకావడంలేదు. అధికారులు బిల్లులు మంజురయ్యేవిధంగా చూడాలి.

# కేంద్రం గ్యాస్ ధర పెంపుతో భగ్గుమన్న మానుకోట

మహబూబాబాద్,మార్చి02,ప్రభాతవార్త:

సామాన్య ప్రజలకు అందుబాటులో లేనివిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో బిఆర్ఎస్ శ్రేణులతో కలసి కేంద్రం గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా గ్యాస్ మొద్దులతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం రోజురోజుకు ప్రజలను మోసం చేస్తూనే ఉందన్నారు. అదాని, అంబానిలకు దేశ ప్రజల సొమ్మును మోదీ



పభుత్వం దోచిపెడుతుందన్నారు. మహిళలు మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంటే ఆ వేడుకలు జరుపుకోకుండా గ్యాస్ రెట్లు పెంచి వారి కళ్లలో ఆనంద లేకుండా చేసిన గొప్ప ప్రధానమంత్రి మోదీ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, వెఎస్సార్‌టిపి ఇలా ఎన్ని పార్టీలు పాదయాత్రలు చేసినా ప్రజలకు ఒరిగిందేమి లేదని, మహిళలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్న గొప్ప సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, నాయకులు మార్నేని వెంకన్న, గద్దె రవి, గోగుల రాజు, నాయిని రంజిత్, సుదగాని మురళి,అశోక్,గుండా రాజశేఖర్, బాలునాయక్, బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## సామాన్యులకు గుది బండగా మారిన మోదీ విధానాలు



కురవి,మార్చి02,ప్రభాతవార్త:

గ్యాస్‌బండ, పెట్రోల్,డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలకు మోదీ ప్రభుత్వం గుదిబండగా మారిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదిన్నర సంవత్సర కాలంలో 400 ఉన్న గ్యాస్ బండ 1150కి పెరుగడం సామాన్య ప్రజలకు షరాఘాతంగా మారిందన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొగుల శ్రీనివాస్‌గౌడ్, కరణం రాజన్న, దూదికట్ల సారయ్య, నాగేశ్వర్‌రావు, బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించాలి



డోర్నకల్,మార్చి02,ప్రభాతవార్త

:కేంద్రప్రభుత్వ రంగ సంస్థలల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించాలని కేంద్ర కార్మికశాఖ ఇన్‌స్పెక్టర్ సంకర్‌రావు అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని రైల్వేశాఖలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలతోపాటు వారికి నెలవారిగా చెల్లించే వేతనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు కార్మిక సంఘాల నాయకులు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల కార్యదర్శి దాసరి మల్లేషం, కార్మికులు హనుమంతరావు, ఆదిముల్లా రాజ్‌కుమార్, ఎండి ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మహాధర్నాను విజయవంతం చేయాలి

మరిపెడ,మార్చి02,ప్రభాతవార్త:

ప్రధాని మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలను తిప్పికొట్టేందుకు చేపట్టిన బిఆర్ఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య, మద్యతరగతికి చెందిన పేద ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాకు మండల ప్రజలు, పార్టీ కార్యకర్తలు నాయకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రెడ్యా కోటలో జర్నలిస్టులకు న్యాయం జరిగేనా..

-ఇంటి స్థలాల కోసం దీక్షలు చేసి ఏడాది పూర్తి



కురవి,మార్చి02,ప్రభాతవార్త:

డోర్నకల్ నియోజకవర్గంలోనే ప్రధానంగా కురవి మండలానికి సంబందించిన జర్నలిస్టులకు ఇంటి స్థలాలతోపాటు డబుల్‌బెడ్‌రూం ఇవ్వాలని గత ఏడాది క్రితం జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఆ సమయంలో అధికారపార్టీకి చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు రిలే నిరాహార దీక్ష వద్దకు వచ్చి మీరు కొరిన హామీలను అమలు చేస్తామని చెప్పడమే కాకుండా ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశాల మేరకే హామీ ఇవ్వడం జరుగుతుందని ఒక్క అడుగు ముందుకేసి అధికారపార్టీకి చెందిన కొంతమంది నేతలు జర్నలిస్టులకు హామీ ఇవ్వడంతో దీక్ష విమరించారు. సరిగ్గా గురువారం నాటికి సంవత్సరం అయినప్పటికీ ఇచ్చిన హామి అమలు కాకపోగా, దీక్షలు విరమించిన జర్నలిస్టులు స్వయంగా డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌ను కలువగా మీకు తప్పకుండా న్యాయం చేస్తానని హామి ఇవ్వడం జరిగిందని జర్నలిస్టుల సంఘాల నాయకులు తెలిపారు. ఇచ్చిన హామి ఏడాది అయినా అమలుకాకపోవడం పట్ల జర్నలిస్టుల సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇందులో కొంతమంది జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇచ్చి మరికొంతమందికి ఇవ్వకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ దీక్షకు దిగితే మీకు కూడా న్యాయం చేస్తామని చెప్పి అమలు చేయకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇచ్చిన హామిని అమలు చేయాలని కోరారు.

## పోస్టులను ఎంపికచేసిన వైద్యశాఖ

మహబూబాబాద్,మార్చి02,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ పోస్టులకు ధరఖాస్తులను తీసుకొని స్క్రూటీని చేసి మహబూబాబాద్. తెలంగాణ.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో పొందుపరుచడం జరిగిందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.హరీష్‌రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేటి నుండి రేపటి సాయంత్రం 5గంటల వరకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, కొత్తకలెక్టరేట్ భవనం మొదటి అంతస్థు రూమ్‌నెం:25లో సమర్పించాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

మహబూబాబాద్ రూరల్,మార్చి02,ప్రభాతవార్త:



కంటివెలుగు కార్యక్రమాన్ని 18సంవత్సరాల పైబడినవారు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పంజాల యాకసాయిలు అన్నారు. గురువారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ, వార్డు సభ్యులు కొమ్మరాజుల సంజీవ, ఆలకుంట్ల వీరన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి గావిని మహేష్, వైద్యసిబ్బంది, ఎఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి ఇలాకలో అక్రమాల జోరు

-మూడు పువ్వులు.. ఆరు కాయల్లాగా అధికారుల సంపాదన
-అరికట్టే నాదుడే లేడా ?
-ఆవేదన చెందుతున్న రైతులు
-ఇంచార్జ్ పాలనలో ప్రైవేట్ రాజ్యం
-రైతుల నుండి వసూళ్ళ దందా

తొర్రూరు రూరల్, మార్చి 02, ప్రభాతవార్త




రైతుకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలుసుకొని ఆ సమస్య పరిష్కారం చేయాల్సిన అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. గతంలో తొర్రూరు మండల తహశీల్దారుగా వ్యవహరించిన అధికారి కొన్ని కారణాల చేత బదిలీ కాగా ఆ స్థానంలో ఇతర మండలంలో డిప్యూటి తహశీల్దారుగా పనిచేసిన వ్యక్తిని ఇంచార్జ్ తహశీల్దారుగా నియమించగా అప్పటి నుండి ఇక వసూళ్లకు హద్దుఅదుపు లేకుండా పోయింది. ఓ ప్రైవేట్ వ్యక్తితో పాటు తన కార్యాలయంలోని ఓట్‌సోర్సింగ్‌గా విదులు నిర్వహిస్తున్న వ్యక్తిని రైతులకు, అధికారులకు వారధిగా ఏర్పర్చుకొని ఎకరం భూమి పట్టా చేస్తే సుమారు 4నుండి 5వేలు ఇవ్వాల్సిందే.. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలోని అనేకమంది రైతులు ఇంచార్జ్ అధికారి పరిపాలనలో డబ్బులు ఇవ్వలేక భూమిని పట్టాచేయించుకోలేక నలిగిపోవడమే కాదు తమ గోస ఎవరికి చెప్పుకోవాలో లోలోపల మదనపడుతున్నారు. స్వయాన రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇలాకలోనే ఇంత అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయంటే దీని వెనుక ఎంత భాగోతం ఉందో అర్ధంకాని పరిస్థితి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా సమస్యలు విన్నవించుకుంటే పరిష్కారం చూపాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అందుకు భినంగా తహశీల్దారు కార్యాలయంలో అక్రమాల జోరు కొనసాగుతుందని అంటున్నారు. ధరణిలో స్లాట్‌బుక్‌చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించినప్పటికి ఏదో ఒక కారణం చెప్పి అడ్డగోలుగా డబ్బులు దండుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు నిఘా పెట్టడమే కాకుండా పూర్తిస్థాయిలో విచారణ చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఏలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి : డిఐఈఓ

నెల్లికుదురు, మార్చి 2, ప్రభాతవార్త

త్వరలో జరుగబోతున్న ఇంటర్మీడియేట్ పరీక్షల్లో విద్యార్థులు ఏలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచిమార్కులు సాధించుకోవాలి డిఐఈఓ సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యనభ్యసిస్తూ పరీక్షలకు సంసిద్ధులౌతున్న విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మోడల్ జూనియర్ కళాశాలలో నెల్లికుదురు, మరిపెడ, తొర్రూరు, మోడల్ జూనియర్ కళాశాల నెల్లికుదురు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన డిఐఈఓ సత్యనారాయణ, ప్రముఖ సైకలాజీస్టు గుడిబోయిన పూర్ణచందర్‌లు మాట్లాడుతూ....పరీక్షలు అంటే భయపడకుండా, పరీక్షలంటే ఓ ప్రణాళిక యుతంగా చదివి, ఏలాంటి మానసిక ఒత్తిడిల్లకు లోనుకాకుండా పరీక్షలు రాసి మంచిమార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. అనంతరం ఓరియంటేషన్ కార్యక్రమ కన్వీనర్, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్ష సమయంలో ఏలాంటి వత్తిడి లేకుండా తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా, పరీక్షలలోపు విద్యార్థులకు అయా సబ్జెక్టులపై ఏలాంటి అభ్యంతాలు ఉన్నా కళాశాల లెక్చలర్లతో వారి అభ్యంతరాలను నివృత్తి చేసుకోవచ్చునని, తద్వార విద్యార్థులు అంశాల వారిగా చదువుకుని మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా




ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల మహబాద్ ప్రిన్సిపాల్ వీరేందర్, నెల్లికుదురు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ రమేష్, తెలుగు, ఆంగ్లము, పిజిక్సు, కెమిస్ట్రి లెక్చలర్లు శ్రీనివాస్, ఉప్పలయ్య, సతీష్, యాకన్న, రాజేశ్వరీలతోపాటు అయా మండలాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ బిజేపిదే

దంతాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త

దేశంమొత్తం బీజేపీ వైపే చూస్తుందని ఎక్కడ ఉప ఎన్నికతోపాటు సాదారణ ఎన్నికలు జరిగినా మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలల్లో ఏర్పడుతున్నాయని డోర్నకల్ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న సాదారణ ఎన్నికల్లో డోర్నకల్ నియోకవర్గం పై బీజేపీ జెండాను ఎగురవేయడం ఖాయం అని, ప్రజలు రెడ్యా పాలనను అంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, మండల అధ్యక్షుడు సందెల్ల శ్రీనివాస్, పూర్ణచందర్, సతీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మూడు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ మెజారీటి రావడం పట్ల టపాకాయలు పెల్చి సంబరాలు జరుపుకున్నారు.

## కొనసాగుతున్న కంటివెలుగు

దంతాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త



గత నెలలో మండలవ్యాప్తంగా ప్రారంభమైన కంటివెలుగు కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాలలో కొనసాగుతుంది. దానిలో భాగంగా గురువారం మండలంలోని నిదానపురం గ్రామంలో సర్పంచ్ పెండ్యాల నరేష్ కంటివెలుగులో భాగంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దూబాకుల వెంకన్న, వైద్యాధికారులు బాలాజీ, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విఓఏల గౌరవవేతనం పెంచాలి

తొర్రూరు రూరల్, మార్చి 2, ప్రభాతవార్త



అనేక సంవత్సరాలుగా ఐకేపి కేంద్రాలల్లో విదులు నిర్వహిస్తున్న మహిళలకు గౌరవవేతనాన్ని పెంచాలని విఓఏల మండల అధ్యక్షుడు సంకినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని డిఆర్‌డిఎపిడికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళలు ఆర్ధికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేవిధంగా పనిచేయడం జరుగుతుందని, ఇతర సమస్యలపై పరిష్కారం చూపుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నామని అందుకు పనికితగిన వేతనాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్, మంజుల, సకీన, మమత, శిరీష, రాధిక, మురళి, కవిత, రజిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కంటి సమస్యలను నివారణకే కంటి వెలుగు

నెల్లికుదురు, మార్చి 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాదపడ్తున్న ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాల్లో ముఖ్యమైనది ఇదొకటి అని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నెల్లికుదురు ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, ఎర్రబెల్లిగూడెం సర్పంచ్ బొమ్మెర అశోక్, పిఏసిఎస్ ఛైర్మెన్ పొనుగోటి దేవెందర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమానికి కంటివెలుగు, పిఎచ్‌సీ సిబ్బందితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజా సంక్షేమాన్ని కోరి ఏలాంటి ఖర్చులు లేకుండా డాక్టర్లనే అయా గ్రామాలకు పంపించి ప్రభుత్వ ఖర్చుతో కంటి పరీక్షలు నిర్వహిస్తూ, ఉచిత మందుల తోపాటు కళ్ళద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయిస్తున్న ప్రజానాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూండ్ల శ్రీనుతోపాటు గ్రామప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయండి

నర్సింహులపేట, మార్చి 2, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం పెంచిన వంటగ్యాస్‌పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవెందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలతో సామాన్యులకు పెను భారంగా మారిందన్నారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో తలపెట్టిన ధర్నాకు మండలంలోని ప్రజాప్రనిధులు, అనుభంద సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు.

## గ్యాస్ పెంపుతో నిరసన సెగ

తొర్రూరు రూరల్, మార్చి 02, ప్రభాతవార్త




కేంద్రప్రభుత్వం గ్యాస్ ధర పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ ఆధ్వర్యంలో తొర్రూరు గాంధీ సెంటర్‌లో గ్యాస్‌సిలిండర్‌లతో నిరసన తెలిపారు. అనంతరం సంఘం డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ.. గ్యాస్ కంపెనీలకు లాభాల కోసం కేంద్రప్రభుత్వం రూ.50 ఒక్కొ గ్యాస్ సిలిండర్‌పై పెంచడం అన్యాయం అన్నారు. కొన్ని రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే పెంచడం అంటే రానున్న రోజుల్లో మరిన్ని నిత్యావసర వస్తువులపై ధరలు పెంచే ప్రమాదం లేకపోలేదని అనుమానాన్ని వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, చింత నవీన్, బంద్ శ్రీను, శేఖర్, జావిద్, వెంకటయ్య, మురళి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షలకు ఉత్సాహంగా సిద్ధం కావాలి

**గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త**

ఎస్ఎస్‌సి విద్యార్థులు వార్షిక పరీక్షల పట్ల భయపడాల్సిన పనిలేదని, ప్రణాళికా బద్ధంగా పరీక్షలకు సిద్ధమై సమర్థవంతంగా ఎదుర్కోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మంకిడి ఎర్రయ్య సూచించారు. గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించి ఎస్ఎస్‌సి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల పట్ల వారిని తన సలహాలు, సూచనల ద్వారా ఉత్తేజపరిచారు. వార్షిక పరీక్షల గడువు దగ్గర పడుతున్న తరుణంలో సబ్జక్టుల వారీగా విద్యార్థులు ఒక ప్రాణాళికను రూపొందించుకొని ఇష్టంతో చదవాలని అన్నారు. పరీక్షలంటే భయపడకుండా ఉత్సాహంగా హాజరు కావాలని అన్నారు. అదేవిధంగా ఉపాధాయయులు కూడా విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు చేస్తుండాలన్నారు. విద్యార్థులు తరగతులకు గైర్హాజరు కాకుండా చూడాలన్నారు. సబ్జక్టుల వారీగా వారి సందేహాలను



అడిగి తెలుసుకొని నివృత్తి చేయాలన్నారు. ఈ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి గూడూరు మండలానికి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భనలో ఎంపిడిఓ రోజారాణి, హెచ్ఎం కాంతారావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆధునిక పంటల సాగు వైపు దృష్టి సారించాలి



**కేసముద్రం, మార్చి 2, ప్రభాతవార్త**

రైతులు వ్యవసాయ సాగులో మూస పద్దతులను వాడడం మానుకొని ఆధునిక పంటల సాగువైపు తమ దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ సూచించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చే ఆయిల్‌ఫాం సాగువైపు మొగ్గుచూపాలన్నారు. దీనికి సంబంధించి సాగు చేసేందుకు మొక్కలను, వ్యవసాయ పనిముట్లను రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తుందన్నారు. నాలుగు సంవత్సరాల వరకు ఈ పంటలో అంతర్ పంటలు సాగు చేసుకునేందుకు ఎరువులకు ఎకరానికి రూ.4200లు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఆయిల్‌ఫాం పంట 30 సంవత్సరాల వరకు సాగు చేసుకోవచ్చని, నాలుగో సంవత్సరం నుండి పంట చేతికొస్తుందని తెలిపారు. యాసంగి సీజన్‌లో సాగు చేస్తున్న పత్తి, వరి పంట క్షేత్రాలను సందర్శించి వాటిని ఆశిస్తున్న పురుగుల నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. వరిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం మీద, సూక్ష్మపోషకాల యాజమాన్యం మీద రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బంధుసమితి క్యాలండర్లను రైతులకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎఓ బి.వెంకన్న, ఎఇఓ టి.మురళి, ఆత్మ సభ్యుడు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల సమగ్ర అభివృద్ధికి సహకరించాలి

**కేసముద్రం (ఇనుగుర్తి), మార్చి 2, ప్రభాతవార్త**

కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలాన్ని విద్యాపరంగా ముందు వరసలో ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు కోరారు. మండల ఏర్పాటు తర్వాత మండలంలోని వివిధ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న ప్రాథమిక, యుపిఎస్, ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రప్రథమంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల మౌళిక సదుపాయాల అభివృద్ధి కొరకు ఇనుగుర్తికి చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక చొరవ చూపుతున్నారని, తమ పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి పాఠశాలల సమ గ్ర సమాచారాన్ని హెచ్ఎంలు వెంటనే అందజేయాలని కోరారు. ఎస్ఎస్‌సి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వద్దిరాజు దేవేందర్‌ను డిఇఓ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి మాంకాళి బుచ్చయ్య, ఎమ్మీఓ శ్రీదేవి, హెచ్ఎంలు కొత్త జగన్మోహన్‌రెడ్డి, బత్తిని




రాజేందర్, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు ఖాదర్, సుధాకర్, సిఆర్‌పిలు ఉదయ్, నాగమణి, సరిత, కవిత పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చు



**దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త**

కరాటేతో ఆత్మ స్థయిర్యాన్ని పెంపొందించుకోవచ్చని స్పెషల్ ఆఫీసర్ మంజుల అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు వరంగల్‌లో జరిగిన మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నేషనల్ కరాటేఫిస్ 2023 సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్‌లో భాగంగా సుమన్ షాటోఖాన్‌ఔ స్పోర్ట్స్ కరాటే అకాడమి ఇండియా ఆర్గనైజేషన్ చేశారు. గెస్ట్ డా.హీరో సుమన్ తల్వార్ బ్లాక్ బెల్ట్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. అనంతరం ఈ పాఠశాల 18 మంది విద్యార్థులు పాల్గొని ఆరుగురికి గోల్డ్‌మెడల్, 12 మంది సిల్వర్ మెడల్ సాధించారు. బెస్ట్ అవార్డు గ్రౌండ్ ఛాంపియన్‌షిప్‌ను సుమన్ శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థులు బెస్ట్ అవార్డు గ్రౌండ్‌షిప్‌ను ట్రోఫి స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ, సుభాషిణి, అనూష, భారతి, సరస్వతి, స్రవంతి, లావణ్య, కవిత, రాధిక, స్రవంతి, కరాటే మాస్టర్ కుమారస్వామిలు పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబానికి సాయం

**కేసముద్రం, మార్చి 2, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని అమీనాపురం సంతోష్‌నగర్ కాలనీకి చెందిన దినసరి కూలీ కొత్త మల్లమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించారు. ఈమేరకు గురువారం ఆ కుటుంబాన్ని కలిసిన సమ్మయ్యగౌడ్ రూ.2వేల ఆర్థికసాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేసారు. నిరుపేదలకు అండగా నిలవడమే ధ్యేయంగా తమ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరకొండ ప్రవీణ్, శివారపు శ్రీధర్, నాగెల్లి దాసు, వీరన్నగౌడ్, బెజ్జంకి బ్రహ్మచారి, కాసు సాయిచరణ్, పానుగంటి విష్ణువర్ధన్, సందీప్, రాకేష్, విజయ, లక్ష్మి, శోభ పాల్గొన్నారు.

# పిఎసిఎస్ క్యాష్ కౌంటర్‌లో చోరి

**కేసముద్రం, మార్చి 2, ప్రభాతవార్త**

మండలంలోని ధన్నసరి పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాష్ కౌంటర్‌లో చోరీ జరిగింది. భవనం వెనకవైపు నుండి షెట్టర్ ధ్వంసం చేసి లోనికి ప్రవేశించిన దొంగలు క్యాష్ కౌంటర్‌ను పగలగొట్టి రూ.1.60 లక్షలు దోచుకువెల్లినట్లు సిఇఓ మల్లారెడ్డి తెలిపారు. కాగా సిఇఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరా ్యప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

# అందత్వ నివారణకు అందరం కృషి చేయాలి

-సోమలగడ్డ సర్పంచ్ మంగ ఎలేంద్ర



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

అందత్వ నివారణకు అందరము సమిష్టిగా కృషి చేయాలని సోమలగడ్డ సర్పంచ్ మంగ ఏలేంద్ర అన్నారు. గురువారం మండలంలోని సోమలగడ్డ గ్రామపంచాయతీ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మంగా ఎలేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సర్పంచ్ మంగ ఎలేంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నేటి సమాజంలో టీవీలను, సీరియల్లను, సెల్‌ఫోన్‌లను గంటల తరబడి, రోజులు తరబడి నిరంతరం చూస్తుండడం వల్ల ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. కంటి చూపు సమస్యను ప్రాథమిక దశలోనే నివారించుకోవాలని అన్నారు. ఈ పరిస్థితుల్లో కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరికి కళ్ళద్దాలు ఉచితంగా మందులు ఇవ్వాలని, వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రజలలో కంటి సమస్యలను రూపుమాపడానికేనని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భారతి, సిహెచ్ఓ సదానందం, హెల్త్ అసిస్టెంట్లు కాలిక, లలిత, జంపయ్యా, ఆప్తాలమిక్ సురేష్, డీఈఓ అమల, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటిలో ఎలాంటి అంతరాయం ఉండకూడదు

## గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
మిషన్ భగీరథ ఎండాకాలం సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హైదరాబాద్ ఎర్రమంజిల్ మిషన్ భగీరథ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో రానున్న ఎండకాలం నేపథ్యంలో నిరాటంకంగా నిర్వర్తించాల్సిన మంచినీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు మంత్రి దిశా నిర్దేవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ వేసవి కాలంలో ఎవరికి ఇబ్బంది లేకుండా శుద్ధి చేసిన మంచినీరు అందిస్తాం. మిషన్ భగీరథ పథకం అనేది దేశంలో ఎక్కడా లేదు. ప్రతి ఇంటింటికి నల్లాల ద్వారా త్రాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మూడు సంవత్సరాలలో మిషన్ భగీరథ పథకం పూర్తి చేసి మంచి నీరు అందిస్తున్న ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. వేసవికాలంలో కూడా మంచినీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రిజర్వాయర్‌లలో నీటి నిలువలు తగ్గకుండా చూడాలి. కరెంటు సప్లైతో పాటు వైపు లైన్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి లీకేజిలు రాకుండా చూసేదుకు ప్రత్యేకంగా అధికారులను నియమించడం జరిగింది. అధికారులు సర్వ సన్నద్ధంగా ఉండి, సమన్వయంతో పని చేయాలని అన్ని రిజర్వాయర్లు నిండి ఉండేలా ఇప్పుడు జాగ్రత్త పడాలన్నారు. ఎండా కాలంలో కూడా నిర్ధేశిత నీటిని ప్రజలకు నాణ్యంగా అందించాలి కరెంటు సమస్యలు వచ్చినా, నీటి సరఫరా ఆగవద్దు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడండి. పంపుల మెయింటెనెన్స్ సరిగా చేయాలి. పైప్‌లైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఎన్‌సి, సీఈలు, ఈఈలు, అన్ని జిల్లాల ఎస్ఈలు, ఇతర ఇంజనీరింగ్, అధికారులు పాల్గొన్నారు.





# ఆరోగ్య కార్యక్రమాలపై అప్రమత్తంగా వ్యహరించాలి

## కలెక్టర్ సిక్తాపట్నాయక్



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
ఆరోగ్య కార్యక్రమాల అమలుపై వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆరోగ్య కార్యక్రమాల అమలుతీరును వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రోగ్రాం అధికారులతో కలెక్టరేట్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం అమలును సమీక్షించి క్యాంపులకు ఆశాలు, మెప్మాలు, సెల్ఫ్, హెల్ప్, గ్రూప్ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన వారందరినీ పరీక్షలకు వచ్చే విధంగా చూడాలన్నారు. జిల్లాలో మాత శిశు సేవలను సమీక్షిస్తూ గర్భిణీలకు మూడు నెలలోపే రిజిస్ట్రేషన్ విధిగా చేయించేలా చూడాలని, సీ సెక్షన్ డెలివరీల ఆడిట్ నిర్వహిస్తూ సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు ఎక్కువగా జరుగాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో సి సెక్షన్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీబీ నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో టీబీ చికిత్స తీసుకునే వారందరికీ నిశ్చయపోషయన్ ద్వారా చికిత్స పూర్తి అయ్యే వరకు 500 రూపాయల చొప్పున అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.బి.సాంబశివరావు, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మదన్మోహన్‌రావు, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ యాకుబ్‌పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమా, డా.వాణిశ్రీ, డాక్టర్ హిమబిందు, డా.రవికుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, ఆప్తాల్మిక అధికారి రవీందరర్రెడ్డి, డీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యం

## జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, మార్చి02, ప్రభాతవార్త:**
మానుకోట అభివృద్ధే ధ్యేయంగా సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం మున్సిపాలిటీ సమావేశమందిరంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 120.27 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని సభ్యులందరు ఆమోదం తెలపాలని కోరారు. ప్రతిసంవత్సరం ఉండే 24కోట్ల బడ్జెట్ 30కోట్లకు పెంచుకోగలిగామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్టేట్ ట్రేడ్ ఫైనాన్స్ క్రింద ప్రకటించిన 50కోట్లకు సంబంధించిన ఉత్తర్వులు వచ్చాయన్నారు. పట్టణ అభివృద్ధి కొరకు 30కోట్లు అమృత కింద మిషన్ భగీరథ పనులకు 36కోట్టు మంజురయ్యాయన్నారు. మిగతా ఐదు కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల కింద సమకూరుతాయన్నారు. జిల్లాలో మూడువేల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్న ప్రభుత్వ స్థలాలకు భూమి లేదనడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. కార్యాలయాలకు, ప్రభుత్వ సంస్థలకు కళాశాలలకు సొంత భవనాలు ఉంటేనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ.. పట్టణంలో కూడళ్ళ అభివృద్ధి సుందరీకరణ అవసరం అని బందం చెరువు నిజాంసాగర్ చెరువు, కంబాలపల్లి చెరువు అభివృద్ధి పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల రానున్నదని, ఆఫీసర్స్ క్లబ్‌చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉదన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. నెల్లికుదురు నుండి తాళ్లపూసపల్లి రహదారిని తాళ్లపూసపల్లి నుండి ఈదులపూసపల్లి వరకు రహదారులను తప్పనిసరిగా చేపడుతామన్నారు. అధికారులు సమిష్టిగా ఆయా ప్రాంతాలలో పర్యటించి అంచనావేయడం జరుగుతుందని అన్నారు. ఏదైనా పోరాడితేనే విజయాన్ని చూడగలుగుతామని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫరీద్, కమీషనర్ ప్రసన్నరాణి, వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

**ఐనవోలు, మార్చి02, ప్రభాతవార్త**
మండలంలోని పున్నేలు గ్రామ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పరమేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విదా ్యశాఖ అధికారిగా షేక్ అబ్దుల్ కరీ ం, ప్రధానోపాధ్యాయురాలిగా సుదనబోయిన స్వాతికతో పాటు 20మంది ఉపాధ్యాయులుగా వ్యహరించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ కత్తి దేవేందర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు దాత పిన్నింటి వేణుగోపాలరావు సర్పంచ్ దేవేందర్‌తో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మామునూరి కుమారస్వామి, ఉపాధ్యాయులు వసంత, యాకయ్య, కొమురయ్య, ఇందిరా, స్వప్న, నరేందర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆయన ఒక జాతీయ క్రీడాకారుడు

## నాలుగేండ్ల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి

## భార్య వికలాంగురాలు

## ప్రభుత్వ సాయం కోసం గ్రామస్థుల వేడుకోలు

**కురవి, మార్చి02. ప్రభాతవార్త:**



గత కొన్నిసంవత్సరాల నుండి తెలంగాణ ప్రాంతంలో కబడ్డీ క్రీడల్లో ఒక క్రీడాకారునిగా తనకంటూ ముద్రవేసుకున్న మండలంలోని నేరడ గ్రామానికి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు తుడుం ప్రశాంత్ గత నాలుగేండ్ల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందాడు. అయితే బార్య కూడా వికలాంగురాలు. దీంతో మృతిచెందిన ప్రశాంత్‌కు బార్యతోపాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈయన మృతితో ఆ కుటుంబం అనాథలుగా మిగిలారని ప్రభుత్వం మృతుని బార్యకు ప్రభుత్వ ఉద్యోగం గాని, ఇతర ఉపాధి అవకాశంతోపాటు డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇప్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా మృతిచెందిన ప్రశాంత్ కబడ్డి క్రీడల్లో రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ఆయా జిల్లాల్లో ప్రశంస పత్రాలతో పాటు అవార్డులు కూడా పొందారు. ఆయన మృతిపట్ల తోటి క్రీడాకారులు, సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు.

# ప్రీతి తల్లిదండ్రులను పరామర్శించిన మాణిక్యరావు ఠాక్రే

**కొడకండ్ల, మార్చి2 ప్రభాతవార్త :**
మెడికల్ కాలేజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతీ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మాణిక్యరావు ఠాక్రే, ఏఐసీసీ సభ్యులు రోహిత్‌చౌదరి అన్నారు. జనగామ జిల్లా కొడకండ్లమండలం గిర్నితండాలోని మెడికో విద్యార్థిని ప్రీతి తల్లిదండ్రులను తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మాణిక్యరావు ఠాక్రే పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గురువారం ప్రీతి నివాసానికి చేరుకున్న ఆయన ప్రీతి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ డాక్టర్ ప్రీతి ఘటనపై ఆందోళనలు కొనసాగుతున్నాయని, ప్రీతి విషయంలో తమకు చాలా అనుమానాలు ఉన్నాయని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారన్నారు. ర్యాగింగ్ వల్ల ప్రీతినే ఆత్మహత్య చేసుకుందని ఈ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ఆరోపించారు. ఎంబీబీఎస్ చదివి ఎండి కావాలనుకున్న ప్రీతి ఆత్మహత్య చేసుకునేంత పిరికిపంద కాదన్నారు. ఒక మెడికల్ కాలేజీ విద్యార్థి చనిపోతే ఇప్పటివరకు తోటి విద్యార్థులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని మాణిక్‌రావు ఠాక్రే ఆరోపించారు. ప్రీతిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, దీనిపైన ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి వివరణ ఇవ్వలేదని, ప్రీతి నాలుగు గంటలపాటు ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న సమయంలో ఏం జరిగిందో ఆమె కుటుంబ సభ్యులకు చెప్పాలని డిమాండ్‌చేశారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలని, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ దుర్ఘటనపై వెంటనే సీఎం సిట్టింగ్‌జడ్జితో కమిటీని వేసి విచారించాల్సిందిగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రోహిత్‌చౌదరి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి, పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంపీ బలరాం నాయక్, పాలకుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, యూత్‌నాయకులు ఎస్సీ సెల్ ఎస్టీసెల్ బీసీసెల్ మైనార్టీసెల్ కిసాన్‌సెల్ మహిళా విభాగం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



